ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -33౦8 పేజీలు - 8 వెల - 03/- గురువారం 26 మార్చి 2026

# పర్యాటకులు పెరిగేలా ప్రణాళికలు



## ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో ఏపీ పర్యాటక శాఖ ఎంఓయూ

## పర్యాటకుల కోసం హోటల్ గదులు, హోమ్ స్టేలను పెంచండి: చంద్రబాబునాయుడు

**అమరావతి,, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-**
ఆంధ్రప్రదేశ్ ను కలినరీ టూరిజం హబ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ తిరుపతిలోని ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ తో అవగాహనా ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో ఈ కీలకమైన ఎంఓయూ కుదిరింది. ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు–ఏపీ పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్‌లు ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.
తెలుగు రుచులను, వంటకాలను ప్రపంచానికి పరిచయం చేయటంతో పాటు ప్రాంతీయ ఆహార సంస్కృతిని చాటి చెప్పేలా ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ సహకారం అందించనుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో **మిగతా 2లో...**



# దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**ఇంధన ధరల్లో కూడా మార్పులు లేవు**

**దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ సరఫరా**

**బ్లాక్ మార్కెటింగ్‌పై దాడులు కొనసాగిస్తున్నాం**

**పైప్డ్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో దానికే ప్రాధాన్యం**

**ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ మరోమారు ప్రకటన**



**న్యూఢిల్లీ ,, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-**
పైపులతో నేచురల్ గ్యాస్ కు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని, పెట్రోల్, డీజిల్‌కు దేశంలో ఎలాంటి కొరత లేదని, ఇంధనం ధరల్లో కూడా మార్పు లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ బుధవారంనాడు ప్రకటించింది. వదంతులు నమ్మవద్దని కోరింది. గృహావసరాల కోసం వందశాతం పీఎన్‌జీ సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ ఇచ్చామని, నిర్దిష్ట కాలపరిమితి లోపు దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో ఎల్పీజీ, ఇంధనం కొరతపై ఆందోళనలను ప్రస్తావిస్తూ, ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మవద్దని, **మిగతా 2లో...**

# వేగంగా ఐదు టవర్ల నిర్మాణం పనులు

**పనులను పరిశీలించిన మంత్రి నారాయణ**



**అమరావతి,, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-**
రాజధాని అమరావతిలో రాష్ట్ర స్థాయి అధికారులంతా ఒకేచోట ఉండేలా సెక్రటేరియట్‌కు ఐకానిక్ టవర్లు డిజైన్ చేశామని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. ఈ ఐదు టవర్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. అత్యాధునిక డయాగ్రిడ్ టెక్నాలజీతో వీటి నిర్మాణం జరుగుతోందన్నారు. బుధవారం రాజధానిలో నిర్మిస్తున్న హెచ్ఓడీ టవర్ –3 కార్నర్ నోడ్ అమర్చే పనులకు మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ. **మిగతా 2లో...**

# పెళ్లి వేడుకలో ఇరు రాష్ట్రాల సిఎంలు

**ఘనంగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహం**

**హాజరై ఆశీర్వదించిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి**



**గుంటూరు, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-**
గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చిన్న కుమార్తె వివాహానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. గుంటూరులోని శ్రీకన్వెన్షన్‌లో నాగసాయి వైదీప్తి– కెవిన్ రామ్ వివాహం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎంలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అనిత, సంధ్యారాణి, సవిత, పలువురు ఎమ్మెల్యేలు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



# యుద్ధం ముగింపు కోసం యత్నాలు



## ఇరాన్‌కు 15 డిమాండ్‌లు ముందు పెట్టిన ట్రంప్

## 450 కిలోల యురేనియం అప్పగింత ముఖ్యం



**వాషింగ్టన్ మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-**
పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో అమెరికా ముమ్మరంగా చర్చలు జరుపుతోంది. ఇందులోభాగంగానే కాల్పుల విరమణ కోసం 15 పాయింట్లతో కూడిన ప్రణాళికను అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. అదే సమయంలో పశ్చిమాసియాకు అదనపు బలగాలను పంపించేందుకు అమెరికా సిద్ధమవుతుండటం గమనార్హం.
ఈ శాంతి ప్రణాళికను పాకిస్థాన్ ప్రతినిధుల ద్వారా అమెరికా ఇరాన్ (ఎసజీని)కు పంపించినట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం రాసింది. ఈ సీజ్ ÷ర్ ఎ÷–లాన్ గురించి ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. అయితే, **మిగతా 2లో...**

# వందేమాతరం పాడటం తప్పనిసరి కాదు

**: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ ,, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-**
ప్రభుత్వ, అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం

# చంద్రబాబుకు భయపడొద్దు..

**ఆ రోజులు పోయాయి: జగన్**



**అమరావతి,, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-**
వైసీపీ అధినేత జగన్ ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గ పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎం చంద్రబాబుపై ఆయన నిప్పులు చెరిగారు. పాలనలో అంతా తనదే అన్నట్టుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, ప్రతి చిన్న విషయంలో 'క్రెడిట్ చోరీ' చేస్తున్నారని మండిపడ్డారు. **మిగతా 2లో...**

# 28న ఎపి అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**అమరావతి రాజధానిపై తీర్మానం చేయనున్న అసెంబ్లీ**

**అమరావతి,, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-**
ఈ నెల 28వ తేదీన ఏపీ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల అయింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేశారు. 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయనుంది. అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. **మిగతా 2లో...**



# అరటి రైతులను ఆదుకోండి

**గిట్టుబాటు ధరలు కల్పించండి**

**అరటి గెలలను వేసుకుని రైతులతో ర్యాలీ**

**కడప కలెక్టరేట్ వద్ద ధర్నాకు యత్నం**

**వైఎస్ షర్మిల డిమాండ్**

**కడప మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-**
అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల కోరారు. కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల విషయంలో **మిగతా 2లో...**



రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## వేగంగా ఐదు టవర్ల నిర్మాణం పనులు

**మొదటిపేజీ తరువాయి**

. గత ఏడాది వర్షాలు అధికంగా కురవడంతో 4 నెలల పాటు ఈ పనులకు ఆటంకం కలిగిందని పేర్కొన్నారు. ఐకానిక్ భవనాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలు, మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు. అమరావతి నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక్ ÷నాన్స్ మోడల్ ఇచ్చారని చెప్పారు. ప్రజలు చెల్లించే పన్నుల నుంచి ఒక్క రూపాయి కూడా రాజధాని అమరావతికి ఖర్చు పెట్టడం లేదని పేర్కొన్నారు. అమరావతి సెల్ఫ్ ÷నాన్స్ సిటీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ కొంతమంది అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్షించారన్నారు. ప్రస్తుతం ఈ ప్రమాద ఘటనపై విచారణ జరుగుతోందని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఈ పని చేస్తే.. ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఐసీఎల్ ఎండీ శ్రీనివాస్‌తో పాటు ఇంజనీర్లు పాల్గొన్నారు.

## 28న ఎపి అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**మొదటిపేజీ తరువాయి**

విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదన్నది పార్లమెంట్ రికార్డుల్లో స్పష్టంగా ఉండేలా కేంద్రం ద్వారా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్రం నుంచి రూ.15 వేలకోట్లు, హడ్కో ద్వారా మరో రూ.11 వేలకోట్లు సమకూరుస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతితో అసెంబ్లీ, హైకోర్టు, ఐదు టవర్ల ఐకానిక్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, ప్రజలు పైకి వెళ్లి నగరం మొత్తాన్ని చూడవచ్చని తెలిపారు.

## చంద్రబాబుకు భయపడొద్దు..

**మొదటిపేజీ తరువాయి**

ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ మన హయాంలోనే రాష్ట్రానికి వచ్చిందని, కానీ ఇప్పుడు తన వల్లే వచ్చినట్టుగా చంద్రబాబు 'బిల్డప్' ఇస్తున్నారని జగన్ ఎద్దేవా చేశారు. గూగుల్ విషయంలోనూ ఇదే జరిగిందని, మాటలు కోటలు దాటుతున్నా చేతల్లో ఏమీ లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో పార్టీని సరికొత్తగా తీర్చిదిద్దుతామని, 'జగన్ 2.0'లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. నేతలెవరూ చంద్రబాబును చూసి భయపడాల్సిన అవసరం లేదని, ఆ రోజులు పోయాయని ధైర్యం చెప్పారు.నియోజకవర్గాల పునర్విభజన జరగబోతుండటం పార్టీకి మంచి పరిణామమని జగన్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని, గతంలో తాము పదవులు, కాంట్రాక్టుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పుడు చట్టసభల్లో కూడా మన మహిళలకు మరిన్ని అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు.

## వందేమాతరం పాడటం తప్పనిసరి కాదు

**మొదటిపేజీ తరువాయి**

సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది.భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ ఏడాది జనవరి 28న కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ కేవలం సలహా మాత్రమేనని, దాన్ని పాటించకపోతే శిక్షలు ఉంటాయని ఎక్కడా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. "ఒకవేళ శిక్షార్హమైన చర్యలు తీసుకుంటే లేదా దీన్ని తప్పనిసరి చేస్తే అప్పుడు విచారిస్తాం. ప్రస్తుతానికి ఇందులో అలాంటివేమీ లేవు" అని కోర్టు వ్యాఖ్యానించింది.

పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే, సర్క్యులర్‌లో శిక్షలు లేకపోయినా ఇది పరోక్ష ఒత్తిడికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేమాతరం పాడటానికి లేదా గౌరవ సూచకంగా నిలబడటానికి నిరాకరించే వారు సామాజిక వివక్షను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. "దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు. వ్యక్తిగత అంతరాత్మను కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగంపై ఉంది" అని ఆయన నివేదించారు.

అయితే, పిటిషనర్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు ప్రస్తుతానికి ఊహాజనితమేనని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒకవేళ ఎవరిపైనైనా శిక్షార్హమైన చర్యలు తీసుకున్నా లేదా వివక్ష చూపినా, అప్పుడు మళ్లీ కోర్టును ఆశ్రయించవచ్చని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. విద్యాసంస్థలు, బహిరంగ సభల్లో వందేమాతరం పాడాలని కేంద్రం సర్క్యులర్‌లో సూచించింది. ఇది కేవలం జాతీయ గేయంపై గౌరవాన్ని పెంపొందించడానికేనని, చట్టబద్ధంగా అమలు చేయాలనే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

వందేమాతరం స్ఫూర్తి గురించి ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో ప్రస్తావించడం గమనార్హం. బంకించంద్ర చటోపాధ్యాయ 1875లో రచించిన ఈ గేయం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఏకతాటిపై నడిపించిందని కొనియాడారు. రవీంద్రనాథ్ ఠాగూర్ స్వరపరిచిన ఈ గీతాన్ని 1896లో కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు. 1950లో అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ దీనికి జాతీయ గేయం హోదా కల్పించారు.

# దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**మొదటిపేజీ తరువాయి**

ప్యానిక్ బైయింగ్‌కు పాల్పడవద్దని కోరారు. రిఫైనరీలు గరిష్ట సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, ఏటా 26 కోట్ల టన్నుల రిఫైనరీ సామర్థ్యం మనకు ఉందని చెప్పారు. గత రెండు రోజులుగా రిటైల్ ఔట్‌లెట్‌లు, పెట్రోల్ బంకుల వద్ద పెద్దఎత్తున జనం క్యూలు కడుతుండటం తమ దృష్టికి వచ్చిందని, అయితే ఆందోళన అవసరం లేదని, దేశంలో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. పెట్రోల్, డిజిల్ ధరలు కూడా పెరగబోవడం లేదని వివరించారు. వలస కార్మికులకు ప్రాధాన్యతా క్రమంలో 5 కిలోల సిలెండర్లు అందిస్తామని సుజాతా శర్మ తెలిపారు. 26 రాష్ట్రాలకు 22,000 టన్నుల ఎల్పీజీ కేటాయించామన్నారు. మంగళవారంనాడు 30,000 ఐదు కేజీల సిలెండర్లు ఇచ్చామని చెప్పారు. బ్లాక్‌మార్కెటింగ్, అక్రమ నిల్వలకు కళ్ళెం వేసేందుకు 2,700 దాడులు జరిపామని, 2,000 సిలెండర్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు పెంపుపై వస్తున్న వార్తలు నిజం కాదనీ, గ్యాస్ బుకింగ్ సమయాల్లో ఎలాంటి మార్పులూ లేవనీ సుజాత శర్మ వివరించారు. కనెక్షన్‌తో సంబంధం లేకుండా పట్టణ ప్రాంతాల్లో రీఫిల్ బుకింగ్‌కు 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు ఎప్పటిలాగానే కొనసాగుతుందని సుజాత శర్మ స్పష్టం చేశారు. ఇదిలావుంటే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ కొరతను అధిగమించడం సహా గ్యాస్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పైప్డ్ న్యాచురల్ గ్యాస్(పీఎన్‌జీ) సరఫరా అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వెంటనే దానికి మారాలని ఆయా వినియోగదారులకు సూచించింది. లేనిపక్షంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్‌పీజీ) సరఫరాను నిలిపివేస్తామని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులిచ్చింది. దేశంలో పీఎన్‌జీని ప్రోత్సహించే దిశగా ముందడుగు వేస్తున్న కేంద్రం.. ఈ మేరకు 3 నెలల గడువు నిర్దేశిస్తూ ఆదేశాలు జారీచేసింది. పీఎన్‌జీ సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని ఎల్‌పీజీ సిలిండర్లను మౌలిక సదుపాయాలు లేని ఏరియాలకు మళ్లించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది. పీఎన్‌జీకి మారడం వల్ల రీఫిల్ బుక్‌చేసే అవసరముండదు. దీంతోపాటు నిరంతర గ్యాస్ సరఫరా అందుబాటులో ఉంటుంది. అయితే.. పీఎన్‌జీ

సరఫరాలో సాంకేతిక సమస్యలు, ఇంటికి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడం అసాధ్యమైన సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుంది.కానీ.. దానికి పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి నిరభ్యంతర పత్రంతప్పనిసరి.

మేరకు పీఎన్‌జీ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు పలు చర్యలు చేపట్టింది కేంద్రం. పైప్డ్ గ్యాస్ లైన్‌కు నిర్ణీత గడువులోగా అధికారులు అనుమతులు మంజూరు చేయాలి. నిర్దేశిరచిన ఫీజుకంటే ఎక్కువ వసూలు చేయకూడదు. హౌసింగ్ సొసైటీలు లేదా భూయజమానులు కూడా పైపులైన్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదు. అలాంటి సందర్భాలేమైనా తలెత్తితే ఆ ప్రాంతానికి ఎల్‌పీజీ సరఫరాను నిలిపివేయడం సహా సంబంధిత వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది ప్రభుత్వం. వీటి అమలును పర్యవేక్షించడం సహా సమ్మతిని నిర్ధారించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డ్ నోడల్ అథారిటీకి బాధ్యతలు అప్పగించింది.

# పర్యాటక ప్రగతికి ప్రణాళికలు

**మొదటిపేజీ తరువాయి**

ఆంధ్రప్రదేశ్‌ను కలినరీ టూరిజానికి ఓ కీలకమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ ఎంఓయూ తోడ్పడనుంది.ప్రత్యేకించి కలినరీ విభాగంలో నైపుణ్యాభివృద్ధి కల్పన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్స్, టూరిజం ఈవెంట్లను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెలుగు వంటకాల రుచులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలియచేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు.

క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10-15 ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు.

కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు.

అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హేవ్ లాక్ బ్రిడ్జిపైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఓ బోర్డు లేదా కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పర్యాటకశాఖ, అటవీ, దేవాదాయ, పోలీసు, మెరైన్ ఇలా వేర్వేరు శాఖల సమన్వయం కోసం సీఎస్ అధ్యక్షతన దీనిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హౌస్ బోట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్‌లను కూడా ప్రోత్సహించాలని అన్నారు.

విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువు లాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని సూచించారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా చూడాలన్నారు. తెలంగాణా లాంటి ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు దీనికి పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతారన్నారు.

రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే టెంట్ సిటీలను కేటగిరీలుగా విభజించి ప్రోత్సహిస్తే అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. కనీసం వెయ్యి టెంట్ సిటీలను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. క్రియేటివ్ ఎకనామినీ ప్రోత్సహించేందుకు కంటెంట్ క్రియేషన్ పెద్ద ఎత్తున జరగాలన్నారు. క్రియేటివ్ ఎకానమీని సృష్టించేలా అమరావతి క్రియేటివ్ సిటీగా ఎదగాలన్నారు.బాలివుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా క్రియేటివ్ ఎకనామీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఐకానిక్ డెస్టినేషన్ స్కీమ్ కింద విశాఖ, తిరుపతి నగరాలను అభివృద్ధి చేయాలని.. ప్రతీ ఐకానిక్ డెస్టినేషన్ కు రూ.500 కోట్ల వరకూ వెచ్చించేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గత ఏడాదిలో పర్యాటక ప్రాంతాలకు 30.92 కోట్ల మంది పర్యాటకుల ఫుట్ ఫాల్ నమోదైందని, ఈ ఏడాదిలో 9 నెలల కాలానికి గానూ 21 శాతం మేర వృద్ధి కనిపించిందని, ఇది మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.

ప్రధాన ఆలయాలను అనుసంధానించి టెంపుల్ టూరిజం కూడా ఇంటిగ్రేట్ చేయాలని సీఎం సూచించారు. సూర్యలంక బీచ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపట్టాలన్నారు. వీటితో పాటు తిరుపతిలో ఉన్న చెరువులు, అమరావతి ప్రాంతంలోని కాలువలు, విశాఖ సహా వేర్వేరు ప్రాంతాలను సుందరీకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# యుద్ధం ముగింపు కోసం యత్నాలు

ఈ కథనాలపై వైట్‌హౌస్ నుంచి స్పందన రాలేదు. యుద్ధం ముగింపు కోసం ఈ ప్రణాళికలో టెహ్రాన్‌కు కొన్ని షరతులు విధించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నిలిపివేసే ప్రయత్నంలో భాగంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడిన వివరణాత్మక కాల్పుల విరమణ ప్రతిపాదనను పంపినట్లు తెలుస్తోంది. పలు అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ ప్రణాళికను పాకిస్థాన్‌కు చెందిన మధ్యవర్తుల ద్వారా అందించారని తెలుస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కొత్త చర్చలకు ఆతిథ్యమిచ్చేందుకు కూడా పాకిస్థాన్ ముందుకొచ్చింది. పశ్చిమాసియా ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించిన సుమారు 50వేల మంది సిబ్బందికి తోడు మరో వెయ్యి మంది సైనికులను పంపేందుకు యూఎస్ సైన్యం సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ దౌత్యపరమైన చర్య చోటుచేసుకుంది. కాల్పుల విరమణ ప్రతిపాదనలతో పాటు 2 మెరైన్ ఎక్స్‌పెడిషనరీ యూనిట్లను కూడా పశ్చిమాసియాకు పంపుతోంది అమెరికా. ఇవి సుమారు 5వేల మంది మెరైన్‌లు సహా వేల మంది సైనికులను తీసుకువస్తాయి. మరోవైపు.. ఇరాన్‌పై తమ సైనిక ఒత్తిడిని కొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా చర్యలు తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి. ఈ రీతిలో వాషింగ్టన్ కాల్పుల విరమణ ప్రణాళికను ముందుకు తెస్తుందని ఇజ్రాయెల్ ఊహించలేదని మీడియా కథనాలు నివేదిస్తున్నాయి.యుద్ధాన్ని ముగించేందుకు కఠినమైన షరతులను విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. అందులో యురేనియం శుద్ధిని నిలిపివేయడం, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడం సహా అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించిన యుద్ధ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా కీలక చర్యలున్నాయి.ఇరాన్ తన ప్రస్తుత అణు సామర్థ్యాలను విచ్ఛిన్నం చేయయడం. ఇరాన్ ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని హామీ ఇవ్వడం. ఇరాన్ భూభాగంలో యురేనియం సుసంపన్నం చేయడానికి అనుమతించక పోవడం.సుమారు 450 కిలోల యురేనియం నిల్వలో 60 శాతాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం. నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు కేంద్రాలను కూల్చివేయడం.ఇరాన్ వ్యాప్తంగా ఐఏఈఏకు పూర్తి పారదర్శకత కల్పించడం.ఇరాన్ తన ప్రాంతీయ మధ్యవర్తిత్వ కార్యకలాపాలను నిలిపివేయడం.మిత్రపక్ష మిలీషియాలకు మద్దతును నిలిపివేయడం. హోర్ముజ్ జలసంధిని ప్రపంచవ్యాప్త రవాణాకు తెరిచి ఉంచడం.ఇరాన్ క్షిపణి పరిధిని, పరిమాణాలను పరిమితం చేయడం.భవిష్యత్తులో క్షిపణి వినియోగం కచ్చితంగా ఆత్మరక్షణకు మాత్రమే వినియోగించడం. పైన పేర్కొన్న పలు కీలక ప్రతిపాదనలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్‌కు అమెరికా పంపినట్టు సమాచారం.

# అరటి రైతులను ఆదుకోండి

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తెలిపారు.ఎన్నికల ముందు ప్రచారం కోసం మాత్రమే పులివెందులలో అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను జగన్ ప్రారంభించారని విమర్శలు చేశారు. అరటి రైతుల సమస్యలపై కూడా షర్మిల స్పందించారు. పంట నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కడపకు వచ్చిన వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వ్యానులో అరటి గెలలు వేసుకొని ర్యాలీగా కడప కలెక్టరేట్ కు చేరుకున్నారు. పంట నష్టపోయిన అరటి రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడారు. నిన్న పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని కసునూరు గ్రామంలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నానన్నారు. రైతులు తమ దఅష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు. అకాల వర్షానికి అరటి తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. మన రాష్ట్రంలో అరటి 70 నుంచి 80 లక్షల వరకు పండిస్తున్నారని తెలిపారు. 58 శాతం రాయలసీమ నుండి అరటి పండుతోందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేక కొట్టుమిట్టాడుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను 26 వేల రూపాయలు పలికిన అరటి ఈరోజు 6 వేల రూపాయల కన్నా తక్కువగా పడిపోయిందన్నారు. దేశంలోనే మన రాష్ట్రంలో బెస్ట్ క్వాలిటీ అరటి పంట సాగు అవుతుందని, ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేసుకుంటారన్న నమ్మకంతో రైతులు అరటి పంటను పండించారన్నారు. ప్రస్తుతం రేటు పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు లేక ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ లు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేయడంతోపాటు మార్కెటింగ్ సపోర్ట్ కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అరటికి కనీస గిట్టుబాటు ధర 12 వేల రూపాయలు కల్పించాలన్నారు. ధరల స్థిరీకరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలన్నారు. వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని వైయస్ షర్మిలారెడ్డి అన్నారు. పులివెందుల అరటి రైతులతో కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ప్లాంట్ పూర్తిగా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు.

## మిట్టల్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో యువతకు భరోసా

### పారిశ్రామిక రంగానికి అండగా కూటమి ప్రభుత్వం

### మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాక శుభ పరిణామం

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**అమరావతి మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-** ఏపీకి తలమానికంగా ఆర్సెల్లార్ మిట్టల్ మరియు నిప్పాన్ స్టీల్ సంయుక్త భాగస్వామ్యంతో అనకాపల్లి నియోజకవర్గం, నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేయడం యువతకు ఉపాధి భరోసా లభించినట్లు అయిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంటు ఏర్పాటుతో లక్ష మందికి ప్రత్యక్ష, పరోక్ష విధానంలో యువతకు ఉపాధి కలుగుతుందని బుధవారం అమరావతిలో ఏదైనా చేసిన ఒక ప్రకటనలో మంత్రి వెల్లడించారు.మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు అనుబంధంగా రూ. 11, 198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు అవుతుండడం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న సరళీకృతమైన విధానాలే కారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంత యువతకు మేలు కలుగుతుందన్నారు.పారిశ్రామిక పెట్టుబడులకు నవ్యాంధ్ర అన్ని విధాలుగా అనుకూలంగా మారిందన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుకు, పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందన్నారు. విశాఖను ఐటీ హబ్ గా తీర్చిదిద్దేందుకు విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు ఎంతో సత్ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు.గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు,మరెన్నో ప్రతిష్టాత్మక కంపెనీల రాకకు మార్గం సుగమం కావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నదని అన్నారు. ముందుచూపుతో కూడిన ప్రణాళిక చంద్రబాబు సొంతమని అన్నారు.ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ ను ప్రథమ స్థానంలో నిలవడం ఖాయమన్నారు.రాష్ట్రాన్ని ప్రగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు, మౌలిక వసతుల కల్పన, పారిశ్రామిక వేత్తలకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతుల జారీ, పరిశ్రమలకు ఏర్పాటుకు అవసరమయ్యే భూ సేకరణకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చూసి పారిశ్రామిక దిగ్గజ సంస్థలు తరలి వస్తున్నాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. దేశానికే గర్వకారణంగా నిలిచే మిట్టల్ పరిశ్రమ తో 700 రకాలకు పైగా ఉక్కు ఉత్పత్తులు తయారు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమైందని, ప్రజలందరూ కూటమి ప్రభుత్వ పనితీరు పట్ల హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# కర్నూలులో చైన్ స్నాచింగ్ కేసు ఛేదించిన పోలీసులు

**నిందితుడు అరెస్ట్ -30 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం - మోటార్ సైకిల్ సీజ్ - అప్పులు, క్రికెట్ బెట్టింగ్ కారణంగా నేరం**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25)**
కర్నూలు పట్టణంలో ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనను పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు గొలుసును మరియు నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల వివరాల ప్రకారం, బి క్యాంప్‌లోని ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీలో నివసించే సిరిగిరి శ్యామలమ్మ (62) ఈ నెల 10వ తేదీ ఉదయం తన ఇంటి ముందు మనవరాలితో ఉండగా, ఒక గుర్తు తెలియని వ్యక్తి మోటార్ సైకిల్‌పై




వచ్చి ఆమె మెడలోని బంగారు పుస్తెల చైన్‌ను లాక్కొని పరారయ్యాడు.
ఈ ఘటనపై నమోదైన కేసును దర్యాప్తు చేసిన పోలీసులు, నిందితుడు చాకలి ప్రవీణ్ (24)ను నంద్యాల చెక్‌పోస్ట్ సమీపంలోని టీవీ టవర్ వద్ద అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి సుమారు 30 గ్రాముల బంగారు చైన్‌తో పాటు చైన్ స్నాచింగ్‌కు ఉపయోగించిన ఎరుపు రంగు స్టార్ సిటీ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.
విచారణలో నిందితుడు హోటల్ వ్యాపారంలో నష్టపోయి అప్పులు చేయడం, అనంతరం క్రికెట్ బెట్టింగ్‌లో కూడా నష్టపోవడంతో అప్పులు తీర్చేందుకు ఈ నేరానికి పాల్పడ్డాడని వెల్లడైంది. నిందితుడిని రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.
ఈ కేసు ఛేదనలో కీలకంగా పనిచేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ, డీఎస్పీలు అభినందించారు.

# వేంపెంట గ్రామ దూదేకుల పక్కీరయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ

**ఫక్కిరయ్య కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సింగపూర్ డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు**

**పాములపాడు మార్చి 25 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో సీనియర్ కార్యకర్త దూదేకుల పక్కిరయ్య గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకుని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ ఆయన పార్తివదేహానికి, పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు & అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. పక్కిరయ్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. మీరు ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా ఉంటామని ఆయన కుటుంబానికి టేకూరి రామసుబ్బమ్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, మాజీ ఎంపీటీసీ శివకుమార్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, చిన్నస్వామి ఆచారి, యువరాజు, నెంబర్ లక్ష్మన్న, మహానంది, బోనాల భాస్కర్, సుబ్బరావు, నాగేశ్వర నాయక్, డీలర్ మధు, రత్నాకర్, జీవన్న, ప్రసన్న కుమార్, సురేష్,జనసేన శేషు, ఆంథోనీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.







# జనగణనతో ప్రభుత్వ ప్రణాళికలకు బలమైన పునాది

**మే 1 నుండి గృహ గణన ప్రారంభం సమగ్ర డేటాతో సంక్షేమ పథకాలకు దిశానిర్దేశం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25)**
జనగణన ప్రక్రియ ద్వారా ప్రభుత్వాలు రూపొందించే ప్రజా సంక్షేమ ప్రణాళికలకు బలమైన ఆధారం లభిస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో జనగణన అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన, అనంతరం చెక్పోస్ట్ సమీపంలో ఫీల్డ్ ట్రైనర్లు చేపడుతున్న సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మే 1 నుండి 30 వరకు తొలి దశలో గృహ జాబితా తయారీతో పాటు గృహ గణన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక వివరాలు సేకరించబడతాయని, భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఇది కీలకంగా ఉపయోగపడుతుందని చెప్పారు.జనాభా గణాంకాల



ఆధారంగా మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్య, పన్నుల ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే సిబ్బందికి శిక్షణ అందించామని, నగర పరిధిలో గృహాల వారీగా సరిహద్దుల నిర్ధారణ, బ్లాక్ విభజన వంటి ప్రాథమిక పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.జనగణన



ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేయాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, సెన్సస్ అధికారి ఎస్. ఇశ్రాయేలు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# కేతవరం గ్రామ పోలిమేరలో ఏర్పాటు అవుతున్న సిలికాన్ పరిశ్రమలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి




**ఓర్వకల్ ప్రతినిధి, మార్చి 25,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్ మండలం కేతవరం గ్రామంలో సిలికా న్, పరిశ్రమలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి,పొల్యూషన్ లేకుండా నివారణ కోసం పచ్చదనాన్ని పెంచాలి స్కూలు అభివృద్ధి చేయాలి సిపిఎం డిమాండ్ ఈనెల అనగా 24-3-2026 వ తారీఖున కేతవరం గ్రామ పోలిమేరలో సర్వేనెంబర్ 288లో సిలికాన్ ఫ్యాక్టరీ కొరకు ప్రజాభిప్రాయ సేకరణ జరిగినది ప్రజాభిప్రాయ సేకరణకు ముఖ్య అతిథులుగా ఆర్డీవో సందీప్ కుమార్ పొల్యూషన్ అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా కేతవరం గ్రామ ప్రజలు మరియు సిపిఎం పార్టీ గ్రామ కమిటీ మండల కమిటీ విజ్ఞాపన పత్రం అందజేసినది సిలికాన్ పరిశ్రమ ఉన్నప్పటికీ గతంలో నుండి అభివృద్ధి చేస్తామని చెప్పారు తప్ప ఇప్పటివరకు అమలు చేయలేదని కనీసం ఇప్పుడైనా హామీలను అమలు చేయాలని లేని పక్షంలో గ్రామ ప్రజలందరము ఐక్యమై రాజకీయాలతో సంబంధం లేకుండా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు శ్రీధర్, రంగస్వామి, వెంకటేశ్వర్లు, నాగరాజు, శేఖర్ మధు, మద్దిలేటి, రాజేష్ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు

# కర్నూల్ మెడికల్ కాలేజీకి అంతర్జాతీయ గుర్తింపు

# "సర్టిఫికెట్ ఆఫ్ హానర్స్" అందజేసిన జిప్మర్

**అంతర్జాతీయ మెడికల్ సదస్సులో కేఎంసి విద్యార్థి ఏ. కార్తీక్ అద్భుత విజయం 165 దేశాల పాల్గొనిమధ్య ప్రతిభ చాటిన కర్నూల్**




Jawaharlal institute of post graduate medical education and research.
certificate of honours
This is to acknowledge and appreciate This certificate is proudly presented in recognition of the remarkable achievement of Mr. A. Karthik, Final Year MBBS student, who secured First Place in the National Debate Competition at the Connaissance National Conference, conducted under the Mock World Health Assembly, held on 14 March 2026.
Through his exceptional articulation, academic insight, and leadership in the national forum, Mr. A. Karthik has brought distinction and honour to his parent institution, Kurnool Medical College.
In recognition of this proud accomplishment, JIPMER extends its honours and appreciation to the respected Principal, Dr. K. Chittinarasamma, for her visionary leadership and for fostering an academic environment that inspires students to achieve excellence at national platforms.
We also express special appreciation to the esteemed mentor, Dr. M. S. Aruna, whose invaluable guidance, encouragement, and mentorship have played a significant role in shaping this achievement.
This recognition stands as a symbol of academic excellence, dedicated mentorship, and the collaborative spirit of medical education.
With sincere respect and appreciation,
team members
B.manogna reddy
k.kavya
k.haritha reddy
G.venkat Karthik sai
c.ajay sai
c.shabarish
DEAN
Jawaharlal Institute of Postgraduate Medical Education & Research
PUDUCHERRY-605 006.

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25)**
కర్నూల్ మెడికల్ కాలేజీ కి అరుదైన గౌరవం దక్కింది. పుదుచ్చేరిలోని జిప్మర్ వైద్య కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యూజీ మెడికల్ సదస్సు "కొయిసైన్సెస్ 8.0" లో కేఎంసి విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి, సంస్థకు "సర్టిఫికెట్ ఆఫ్ హానర్స్"ను అందించారు.
మార్చి 13, 14, 15 తేదీలలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక సదస్సులో ప్రపంచవ్యాప్తంగా 165కి పైగా దేశాల నుంచి సుమారు 250 మంది విదేశీ వైద్య విద్యార్థులు, భారతదేశం నలుమూలల నుంచి 6,000 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

**కార్తీక్ ఘన విజయం**
ఈ సదస్సులో నిర్వహించిన అత్యంత కఠినమైన 13 దశల డిబేట్ పోటీల్లో కర్నూల్ మెడికల్ కాలేజీకి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి ఏ. కార్తీక్ అద్భుత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు.
ఫైనల్ రౌండ్‌లో రష్యా, జార్జియా, ఎయిమ్స్ ఢిల్లీ, జిప్మర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల విద్యార్థులతో పోటీ పడుతూ విజయం సాధించడం విశేషం.

**కఠినమైన పోటీ విధానం**
మొత్తం 13 దశలుగా పోటీలు నిర్వహించారు
ప్రతి దశలో తక్షణ ఆలోచన, వాదన నైపుణ్యం పరీక్షించారు
చివరి దశలో సెమినార్ ప్రెజెంటేషన్‌తో పాటు 16 మంది న్యాయనిర్ణేతల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి వచ్చింది
ఈ కఠిన ప్రక్రియలో అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసిన ఐదుగురిలో కార్తీక్ ఒకరై, చివరికి విజేతగా నిలిచాడు.

**కాలేజీకి అరుదైన గౌరవం**
ఈ విజయం నేపథ్యంలో కర్నూల్ మెడికల్ కాలేజీకి జిప్మర్ వారు "సర్టిఫికెట్ ఆఫ్ హానర్స్" అందించారు. గత ఎనిమిదేళ్ల సదస్సు చరిత్రలో ఈ గౌరవం తొలిసారిగా కేఎంసికి దక్కడం విశేషం.

**అభినందనలు వెల్లువ**
ఈ విజయంపై:అడిషనల్ డీఎంఈ & ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మకమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. అరుణ (మెంటార్)వారి నాయకత్వం, మార్గదర్శకత్వాన్ని జిప్మర్ ప్రత్యేకంగా ప్రశంసించింది.
ఇతర విద్యార్థుల పాల్గొనిఈ సదస్సుకు కేఎంసి నుండి మనోగ్నా రెడ్డి, కిల్లి కావ్య, హరిత రెడ్డి, జీవి వెంకట కార్తీక్ సాయి, అజయ్ సాయి, శబరీష్ తదితరులు హాజరై డిబేట్, క్విజ్, వర్క్‌షాప్స్, సింపోజియంలలో చురుకుగా పాల్గొన్నారు. మొత్తంగా, కర్నూల్ మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ అంతర్జాతీయ వేదికపై మెరుస్తూ, సంస్థకు గౌరవాన్ని తీసుకువచ్చింది.

# ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌పై కర్నూలు పోలీసుల కఠిన హెచ్చరిక

**బెట్టింగ్ నిర్వహణ, ప్రోత్సాహం, పాల్గొనడంఅన్నీ నేరాలే**

**- ప్రత్యేక నిఘా బలపరిచిన పోలీసులు ( సమాచారం ఇస్తే గోప్యతకు హామీ**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25)**
మార్చి 28 నుండి ప్రారంభమయ్యే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లను ఆసరాగా చేసుకుని క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ హెచ్చరించారు. "సులభంగా డబ్బు సంపాదించవచ్చు" అనే మాయ మాటలతో అమాయక ప్రజలు, ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ



ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘాను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. ఎవరైనా బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 112, 100 లేదా కర్నూలు కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్ 9121101100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.క్రికెట్ బెట్టింగ్ వల్ల కొంతమంది యువకులు అప్పుల పాలవుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు.యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా ఉన్నతంగా జీవించాలని సూచించారు. బెట్టింగ్ మోసపూరిత వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పనలో కూటమి ప్రభుత్వ దూకుడు

**రూ.1.36 లక్షల కోట్ల ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ ప్లాంట్‌తో ఉత్తరాంధ్రకు కొత్త దిశ :ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25):**రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి మరియు ఉపాధి కల్పనను ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్న సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.రూ.1.36 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు కాబోతున్న ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ ప్లాంట్ ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ చొరవతో ఈ ప్రాజెక్టు ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ భారీ ప్రాజెక్టు ద్వారా లక్ష మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో దేశం మాత్రమే కాక ప్రపంచ దృష్టిని ఆకర్షించే స్థాయికి



చేరుకుంటుందని అభిప్రాయపడ్డారు.ప్రధాన మంత్రి మోదీ కూడా ఈ ప్రాజెక్టుపై హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడిదారులు భయాందోళనలకు గురయ్యారని, అందువల్ల పరిశ్రమలు రాకుండా అడ్డంకులు ఏర్పడ్డాయని విమర్శించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు పూర్తి మద్దతు ఇస్తూ పారిశ్రామిక వేత్తల్లో విశ్వాసం పెంచుతోందని ఎంపీ బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు.

# ప్రతి గ్రామంలో నీటి భద్రతపై అవగాహన అవసరం

**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 25,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గ్రామంలో అందరికీ సరిపడా సురక్షిత త్రాగునీరు ఎల్లప్పుడూ గ్రామంలో అందుబాటులో ఉండేలా గ్రామస్థాయిలో నీటి భద్రతా ప్రణాళికలను రూపొందించుకోవాలని మండల అధ్యక్షులు కోటకొండ తిప్పన్న మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సర్పంచ్లు,ఎంపీటీసీ సభ్యులు,వార్డ్ మెంబర్ల శిక్షణ కార్యక్రమంలో ఉద్దేశించి ప్రసంగించడం జరిగినది. గ్రామంలోరైతులు, యువత,మహిళల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను చేపట్టి అందుబాటులో ఉన్న




నీటి వనరులు చెరువులు,కుంటలను సంరక్షించుకోవడం, మరియు నీటి వృధాను అరికట్టడం లాంటి విషయాలపై ప్రజా ప్రతినిధుల యొక్క సహకారంతో అవగాహన కల్పించవలెనని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగఅనసూయ తెలియజేసి ఉన్నారు , నీటి భద్రతపై సమాజంలో అవగాహన కల్పించినట్లైతే రాబోవు కాలంలో నీటి వనరులు దీర్ఘకాలంగా అందుబాటులో ఉండి ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు అందించడమునకు ఉపయోగకరంగా ఉంటుందని నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అవసరమైనటువంటి నీటి గుంటల నిర్మాణం, వాటర్ షెడ్ నిర్మాణం చేపట్టాలని మాస్టర్ ట్రైనర్లు గోపాల్,కృష్ణమూర్తి తెలియజేశారు 2030 సంవత్సరానికి అంతా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో జలజీవన్ మెషిన్ కింద ఇంటింటి కులాయి ఏర్పాటు చేస్తున్నారని



తడనునుగుణంగా నీటి నిల్వ సామర్థ్యలను పెంచుకోవాలని, గ్రామపంచాయతీ పరిధిలో వినియోగించుచున్న కుళాయిలకు డమ్మీలు లేకుండా నీరు వృధా అవుతున్న వాటిని గుర్తించి వాటిని వెంటనే డమ్మీలు ఏర్పాటు చేసుకోవాలని నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి శాంతయ్య, మండల స్వర్ణ గ్రామం అధికారి సుధీర్, కార్యాలయ పరిపాలన అధికారి రమణయ్య పాల్గొనడం జరిగినది

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## మార్చి చివరి నాటికి ఎలెక్టోరల్ మ్యాపింగ్ పూర్తి చేయాలి

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25)** మార్చి నెలాఖరు నాటికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో కొనసాగుతున్న ఎలెక్టోరల్ మ్యాపింగ్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ఎలెక్టోరల్ మ్యాపింగ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తహసీల్దార్లు, బీఎల్ఓలు మరియు సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసి, వారం రోజుల్లో మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా సమగ్రంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, తహసిల్దార్ శేషఫణి, డిఎల్పివో తిమ్మక్క, మున్సిపల్ కమిషనర్ నహీమ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## చిప్పగిరి లో 30 లక్షలతో దివ్యాంగుల సంక్షేమ భవనం




**చిప్పగిరి, మార్చి , 25,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు స్థానిక గ్రంథాలయం వెనుక భాగంలో దివ్యాంగుల సంక్షేమ భవన నిర్మాణానికి స్థల పరిశీలన బుధవారం ఎంపీడీవో అల్లా బకాస్ పరిశీలించారు, ఎంపీడీవో మాట్లాడుతూ దివ్యాంగుల భవన నిర్మాణానికి 30 లక్షలు నిధులు వచ్చాయని త్వరలో భవన నిర్మాణాన్ని చేపడతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, సర్పంచ్ దాసరి గోవిందరాజులు, విఆర్ఓ గోవిందు, పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ, కోనంకి శ్రీనివాసులు ,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం ను ఆకస్మిక తనిఖీ




**చిప్పగిరి, మార్చి , 25,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు ఒకటో నెంబర్ అంగన్వాడి కేంద్రం బుధవారం ఎంపీడీవో అల్లా బకాస్ తనిఖి చేశారు, ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న విద్యార్థులు గర్భిణీలు, బాలింతల హాజరు పట్టికను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందరాజులు , డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, విఆర్ఓ గోవిందు, పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం నందు చలివేంద్రం ఏర్పాటు



**చిప్పగిరి , మార్చి, 25,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం ఎంపీడీవో అల్లా బక్క ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు ఎంపీడీవో మాట్లాడుతూ కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు, దేగుల హాల్ సర్పంచ్ నీలకంఠ, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, ఏవో శ్రీనివాసులు, సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం, జూనియర్ అసిస్టెంట్ సంజీవ్, పంచాయతీ సెక్రటరీలు సిసింద్రీ, ప్రమీల, జయరాం నాయక్, హరిబాబు, రఘు రాముడు, బిల్డోన కోనంకి శ్రీనివాసులు, ఆఫీస్ సిబ్బంది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



**నంద్యాల, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):** మండల కానాల గ్రామ పంచాయతీ పరిధిలోని హైస్కూల్ కొట్టాల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయం భక్తుల కోలాహలంతో నిండిపోయింది. ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామ ప్రజలు, ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం శిల్పా రవి ఆలయంలోని ఆంజనేయ స్వామి వారికి, నూతనంగా ప్రతిష్టించిన ధ్వజస్తంభానికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకల్యాణం కోరుతూ నిర్వహించిన ఈ హోమాల్లో ఆయన పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయశేఖర్ రెడ్డి, జగదీశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రంగారావుతో పాటు పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. భక్తుల రాకతో కానాల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం: జి. సంతోష్ కుమార్




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25)** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు జి. సంతోష్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన "జాబ్ లెస్ క్యాలెండర్"ను నిరసిస్తూ, దాదాపు 2 లక్షల 30 వేల పోస్టులతో పూర్తి స్థాయి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వినూత్న నిరసన చేపట్టారు. నిరుద్యోగ యువతతో కలిసి చెవిలో పూలు పెట్టుకుని ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఈ. శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ వాగ్దానాన్ని విస్మరించిందన్నారు. ఉగాది సందర్భంగా తీపి కబురు చెబుతామని చెప్పినప్పటికీ, కేవలం 10,060 పోస్టులతో క్యాలెండర్ విడుదల చేయడం నిరుద్యోగులను మభ్యపెట్టడమేనని విమర్శించారు. ఇది అసలు జాబ్ క్యాలెండర్ కాదని, "జాబ్ లెస్ క్యాలెండర్" అని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించిందని అన్నారు. నోటిఫికేషన్లు కూడా సంవత్సరం పొడవునా ఇస్తామని చెప్పడం వల్ల నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యంతో నిరాశకు గురై అభ్యర్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా ఖాళీ పోస్టుల భర్తీ, సంవత్సరానికి 4 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రభుత్వం పెట్టుబడులపై ప్రచారం చేస్తున్నప్పటికీ ఉపాధి కల్పనపై స్పష్టత లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదల చేసి పూర్తి స్థాయి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు బిసన్న, రాజీవ్, షాబీర్ బాషా, రాజు, వినోద్, చిన్న, శరత్ కుమార్, నగర అధ్యక్షుడు నాగరాజు, నాయకులు అఖిల్, రసూల్, చంటి, నాగేశ్వరరావు, మహేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి, వీరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించాలి

### ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ - డా.ఏ.సిరి ఓపీ కౌంటర్లు పెంచాలని ఆదేశం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25)** ఆస్పత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన మరియు వేగవంతమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్యాధికారులను ఆదేశించారు.

బుధవారం ఆదోనిలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఆర్థో, సర్జికల్, ఫార్మసీ, మేల్ మరియు ఫీమేల్ మెడికల్ వార్డులు, టెలీ రేడియాలజీ, ఆపరేషన్ థియేటర్ తదితర విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై ప్రత్యక్షంగా ఆరా తీశారు.

ముందుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మెహబూబ్ బీ అనే రోగితో మాట్లాడిన కలెక్టర్, వైద్యుల అందుబాటు, భోజన సదుపాయం వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి మంచి చికిత్స అందిస్తున్నారని, భోజన సదుపాయం కూడా సంతృప్తికరంగా ఉందని రోగి తెలిపారు. ఇతర రోగులతో కూడా కలెక్టర్ మాట్లాడి సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.


ఆర్థో, సర్జికల్ ఓపీ విభాగాల్లో కేసుల నమోదు విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పేషెంట్ వివరాలను మాన్యువల్‌తో పాటు నెక్స్ట్ జెన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఫార్మసీ స్టోర్‌ను పరిశీలిస్తూ మందుల నిల్వలు, గడువు ముగియబోయే మందులపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వార్డుల పరిశీలనలో భాగంగా టెస్టుల కోసం బయటికి పంపుతున్నారా, వైద్యులు సమయానికి అందుబాటులో ఉన్నారా, టాయిలెట్ల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకున్నారు. వైద్య సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేయగా, రోజుకు 600700 మంది రోగులు వస్తున్న నేపథ్యంలో ఓపీ కౌంటర్లు పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్‌లో నెలవారీ శస్త్రచికిత్సల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు.

తరువాత మీడియాతో మాట్లాడిన కలెక్టర్, ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది కొరత ఉందన్నారు. ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. రోజుకు మూడుసార్లు వైద్యులు రోగులను పరీక్షిస్తున్నారని, మందుల పంపిణీ మరియు భోజన సదుపాయాలు సక్రమంగా ఉన్నాయని చెప్పారు. టాయిలెట్ల పరిస్థితిని మెరుగుపర్చేందుకు మరమ్మత్తులు చేపట్టాలని, అవసరమైన అంచనాలు సిద్ధం చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా సెల్యులైటిస్ వంటి ఇన్ఫెక్షన్ కేసులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అందుతోందని రోగులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, జీజీహెచ్ సూపరింటెండెంట్ నాగరాజు, ఏఓ సింధు సుబ్రమణ్యం, డీసీహెచ్ఎస్ జఫ్రుల్లా, తహసిల్దార్ శేషపాణి తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ అవుట్‌రీచ్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలి

### మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు జిల్లాలో కార్యక్రమాలు - కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25)** బడ్జెట్ అవుట్‌రీచ్ సమావేశాలను సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బడ్జెట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌కు సంబంధించి జిల్లా అధికారులతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహిస్తామని, ఇందులో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు.

నియోజకవర్గ స్థాయి సమావేశాలను ప్రత్యేక అధికారులు నిర్వహించాలని సూచించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు, అలాగే స్వర్ణాంధ్ర విజన్‌కు సంబంధించిన కీలక పనితీరు సూచికలు పై సమావేశాల్లో చర్చించాలన్నారు.

అన్ని శాఖలు తమకు కేటాయించిన బడ్జెట్ వివరాలను మండలాల వారీగా నివేదికల రూపంలో సిద్ధం చేసి సిపిఓకు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ఖచ్చితమైన సమాచారంతో ప్రెస్ మీట్లు నిర్వహించాలని సూచించారు.

సేవా రంగం అభివృద్ధి చెందితేనే తలసరి ఆదాయం పెరుగుతుందని పేర్కొన్న కలెక్టర్, సర్వీస్ మరియు మ్యానుఫాక్చరింగ్ రంగాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమంపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు వివరాలు అందించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నగరడోన గ్రామంలో బోగేశ్వర ఆలయ కలశ ప్రతిష్ట




**చిప్పగిరి, మార్చి , 25,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నగరడోన గ్రామం నందు బుధవారం భోగేశ్వర ఆలయ కలశ ప్రతిష్ట గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగింది, కలశ ప్రతిష్ట బెల్డోన రామనాథ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ పురాతన ఆలయ పునరుద్ధరణలో భాగంగా చేశామని తెలిపారు,శివాలయంలో బోగేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమాలు నిర్వహించారు, ఆచార్యులు మంత్రోచ్ఛరణల మధ్య పంచలోహ కలశమును గోపురం పై ప్రతిష్టించారు, స్వామి భక్తులు కలస ప్రతిష్టను తిలకించి మంత్రముగ్ధులయ్యారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బస్సుల ద్వారా డ్రగ్స్ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా అవసరం

**పార్సెల్స్, ప్రయాణికుల రూపంలో మాదకద్రవ్యాల సరఫరా అప్రమత్తంగా ఉండాలి : సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25)**
బస్సుల ద్వారా మాదకద్రవ్యాల సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ సూచించారు. సెట్కూరు యువజన సర్వీసుల శాఖ & ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో ఏపీఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో "బస్సుల ద్వారా మాదకద్రవ్యాల సరఫరా నిఘా, డ్రగ్స్ దుర్వ్యసనాలు" అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ రవాణా ప్రస్తుతం సమాజానికి, ముఖ్యంగా యువతకు పెద్ద ముప్పుగా మారిందన్నారు. స్మగ్లర్లు బట్టలు, పుస్తకాలు వంటి వస్తువుల్లో దాచిపెట్టి పార్సెల్స్ రూపంలో బస్సుల ద్వారా పంపిస్తున్నారని తెలిపారు. ప్రయాణికుల ముసుగులో బ్యాగుల్లో మాదకద్రవ్యాలు తీసుకెళ్తున్నారని హెచ్చరించారు. బస్సు డ్రైవర్లు, కండక్టర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి నిఘా పెట్టాలని కోరారు.

డ్రైవర్లు సిగరెట్లు, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, ఇవే మత్తు పదార్థాల వైపు దారి తీస్తాయని చెప్పారు. అలాగే ప్రయాణించే యువత, విద్యార్థుల్లో అవగాహన పెంచాలని సూచించారు.

ఈగల్ టీమ్ సబ్ఇన్స్పెక్టర్ సృజన్ కుమార్ మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతంలో గంజాయి బస్సుల ద్వారా సరఫరా అవుతున్నట్లు గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ సరఫరాకు పాల్పడితే 30 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. బస్సు సిబ్బంది సహకరిస్తే బస్సును సీజ్ చేసి విచారణ జరుపుతామని చెప్పారు. అనుమానాస్పద పార్సెల్స్‌ను తీసుకురావడం నిరాకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా ప్రవర్తనలు కనిపిస్తే వెంటనే 1972 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఏపీఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల సూపర్‌వైజర్ రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు నాశనమవుతున్నాయని, దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని అన్నారు.

# త్రాగునీరు అందించడంలో విఫలమైన పాణ్యం అభివృద్ధి శాఖ.

**భూపనపడు గ్రామంలో త్రాగునీరు లేక గత రెండు మాసాలుగా ఇబ్బందులు పడుతున్నారు గ్రామ ప్రజలు.**




**పాణ్యం, ప్రతినిధి, మార్చి,25,(ప్రజారిపబ్లిక్ న్యూస్).** స్థానిక మండలం లోనిభూపనపాడు గ్రామంలో మంచి సౌకర్యం కల్పించాలి. సిఐటియుపాణ్యం మండలం భూపన పాడు గ్రామంలో గత రెండు నెలలుగా 30 కుటుంబాలకు నీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్న ప్రజలు ఆర్ అండ్ బి అధికారులు కొత్తగా రోడ్డు వేస్తామని చెప్పి రోడ్డు సైడ్ ఉన్న పైపులను తొలగించారు. పైపులు తొలగించారే తప్ప రోడ్డు వేయడం మర్చిపోయారు పైపులు లేనందువలన 30 కుటుంబాలకు బర్రెలకు మనుషులకు వాడుకోవటానికి నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు వెంటనే కొత్తగా పైపులైను ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించాలని సిఐటియు మండల కార్యదర్శి కె భాస్కర్ గ్రామానికి చెందిన మహిళలు ఎంపీడీవో ఆఫీస్ దగ్గరికి వచ్చి డిప్యూటీ ఎంపీడీవో గారికి తన గోడను వినిపించడం జరిగినది డిప్యూటీ మండల అధికారులు మూడు రోజుల్లో కొత్త పైప్ లైన్ ఏపిస్తామని తెలపడం జరిగినది

# కలుషిత ఆహారం ఘటన

**- బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి**



**నంద్యాల, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణ శివారులోని వైఎస్సార్ నగర్ బుడగ జంగాల కాలనీలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఇటీవల ఓ విందు భోజనం ఆరగించిన సుమారు 80 మంది బుడగ జంగాల సామాజిక వర్గానికి చెందిన వారు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితులు ప్రస్తుతం వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, స్థానిక నాయకులు రమణ, మాజీ కౌన్సిలర్లతో కలిసి బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో కాలనీ అభివృద్ధికి టెండర్లు వేస్తే, ప్రస్తుత పాలకులు కాంట్రాక్టర్లను బెదిరించి పనులు ఆపేశారని ఆరోపించారు. వైఎస్సార్ కాలనీ ఏర్పాటుకు దివంగత వైఎస్సార్, శిల్పా మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారని, కానీ నేడు అధికారులు కనీస మౌలిక సదుపాయాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నా బాధితులు ఇంకా సాధారణ స్థితికి రాకపోవడం ఆందోళనకరమని, వారికి మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చిన శిల్పా రవి, ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ 38వ వార్డు ఇన్చార్జి టీవీ రమణ, మాజీ కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, వైసీపీ నాయకులు జయప్రకాశ్ రెడ్డి, సోమశేఖర్, అంకాలయ్య, రామకృష్ణారెడ్డి, అన్వర్ భాష,సాయి,కిరణ్, నాయక్, బాబు, చిరు, ప్రసాద్ రెడ్డి, గీతా రాణి,సాయి, వెంకీ, వెంకటస్వామి శెట్టి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

# పాడి రైతులు పశువుల ఆరోగ్యం పై దృష్టి సారించాలి

**- ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల వెంకట కృష్ణారెడ్డి**

**లింగాపురంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం**



**బండి ఆత్మకూరు, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-** పాడి రైతులు పశువుల ఆరోగ్యం పై దృష్టి సారించి పోషకాహారంతో కూడిన మేత అందించినప్పుడే పశువులు ఆరోగ్యవంతంగా ఎదగడంతోపాటు రైతులకు పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంటుందని ఆత్మకూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వంగాల వెంకట కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని లింగాపురం గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆత్మకూరు వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిటీ చైర్మన్ వంగాల వెంకట కృష్ణారెడ్డి, వెలుగోడు పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్.వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారితో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ వై.వి. సుబ్బారెడ్డి, సూపర్వైజర్ సుభాష్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిద్దయ్య,నాగేశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు అమరుద్,శేషమ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి ఆత్మకూరు పశు వైద్యాధికారిని డాక్టర్ అనూష ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పశువులకు వైద్య పరీక్షలు చేశారు. సుమారు 40 పశువులకు గర్భ సంబంధిత (ఎదకురాని పశువులు) చూడి పరీక్షలు చేశారు. మరిన్ని పాడి పశువులకు పలు రకాల చికిత్సలు చేసి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే 100 పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారిని తెలిపారు. దూడలు, గేదెలు, జీవాలకు నట్టల నివారణ మందులు సరఫరా చేయడం పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మోతుకూరు పశు వైద్యులు డాక్టర్.కిషోర్ కుమార్ రెడ్డి, స్థానిక జెవిఓ లక్ష్మీనారాయణ, సునీల్ కుమార్, స్థానిక గ్రామ టీడీపీ నాయకులు హేమ సుందర్ రెడ్డి,నంద్యాల కృష్ణ రెడ్డి, పిట్టం కృష్ణా రెడ్డి, సద్దాం హుస్సేన్, పరశురాం రెడ్డి, ఆహోలు అర్జున్, సతీష్, శివ శంకర్ రెడ్డి, గోపాలమిత్ర శంకర్,అటెండర్ సుధాకర్ రెడ్డిలు మార్కెట్ యార్డ్ సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి "జనతా వారధి" కార్యక్రమంలో గ్రామాలలోని

# మంచినీటి చేతిపంపుల సమస్యలు పరిష్కారం

**:-బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ - "బిజెపి పార్టీ" కి అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు**











**పాములపాడు మార్చి 25 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వివిధ గ్రామాలలో ఉన్న చేతిపంపుల సమస్యలను బిజెపి పార్టీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళి మోహన్ తెలిపారు. మండలంలోని, పాములపాడు, మిట్టకందాల, వేంపెంట, కృష్ణారావు పేట గ్రామాలలో నిరుపయోగం ఉన్న చేతిపంపులను రిపేరీ చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బిజెపి పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం "జనతా వారధి".అని తెలిపారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు సూచనలతో..పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలోనీ, శ్రీరామ్ నగర్ లో గత పది సంవత్సరాల నుంచి మంచినీటి చేతిపంపులు రిపేరీలో ఉంది. అయితే జనతా వారధి కార్యక్రమంలో భాగంగా పిజిఆర్ఎస్ లో ఈ సమస్యను బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి 10 సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉన్న మంచినీటి చేతిపంపును నేడు బోరులో కొత్త పైపులు బిగించి, హ్యాండిలు, చైన్, ఇతర భాగాలు బిగించి చేతి పంపు ఉపయోగంలోకి తేవడం జరిగింది. గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా చేయడంతో గ్రామ ప్రజలు బిజెపి పార్టీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి పి.ప్రవీణ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు


# అయోధ్య శ్రీ రామ రథానికి ఘన స్వాగతం






**మల్లాపూర్ మార్చి 25 (రిపబ్లిక్ న్యూస్)**
అయోధ్య నుండి వచ్చిన శ్రీ రామ రథానికి రేగుంటలో మంగళ హరతులతో గణ స్వాగతం పలికి సీతారాముల విగ్రహాలకు అయోధ్య పూజారి మరియు రేగుంట పూజారి గోపి కృష్ణ పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సీతా రాముల వారికి కత్తి నరేష్ లత దంపతులు ఓడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు చేసి రామ నామ సంకీర్తనలతో రేగుంట నలుమూలల భక్తి శ్రద్ధలతో, మహిళలు మంగళారతులతో స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ ఉప సర్పంచ్ గణవేణి నందిని మల్లేష్, మరియు అంజనేయ స్వాములు, భక్తులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు..

# చౌడేపల్లి పంచాయతీకి వేలంపాట ద్వారా రూ 11.81 లక్షలు



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 25 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి పంచాయతీకి నిర్వహించిన వివిధ వనరుల ద్వారా రూ 11.81 లక్షలు పాదాయంగా సమకూరినట్లు మదనపల్లి డిఎల్పిఓ నాగరాజా తెలిపారు స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో సొంత గేటును సంవత్సరం కాలం పాటు గేటు వసూలు చేసే హక్కును గిరినాయుడు రూ 9.90 లక్షలు అదేవిధంగా ప్రైవేటు బస్టాండ్ వసూలు చేసే హక్కును శ్రీరాములు రూ 1.91 లక్షలు ప్రత్యేక పాడు దక్కించుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ,సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు భద్రత పై అవగాహన

**జిల్లా సైబర్ టీం బృందం**






**నంద్యాల క్రైం, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని శ్రీ రామకృష్ణ కళాశాల ఆడిటోరియం నందు పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి వారి సిబ్బంది, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా ఆధ్వర్యంలో బుధవారం ఆటో డ్రైవర్లకు, సైబర్ భద్రత,సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలపై పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్భాషా మాట్లడుతూ మీ మొబైల్స్ ఫోన్ లలో ఏ కొత్త లింక్, ఏపీకే ఫైల్ వచ్చిన క్లిక్ చేయవద్దు. సైబర్ నేరాల నియంత్రణకు ముందుగా వ్యక్తిగత నియంత్రణ అవసరం. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి కొరకు ఉపయోగించాలి. మీ యొక్క వ్యక్తిగత సమాచారం పంచుకోరాదు. ముఖ్యంగా బ్యాంకు ఖాతా నంబర్లు,ఓటిపి, పాస్వర్డ్స్,వ్యక్తిగత ఫోటోలు తదితర విషయాలను ఇతరులతో చెప్పకపోవడం మంచిదన్నారు. ప్రత్యేకమైన సందర్భాలను పండుగలను దృష్టిలో పెట్టుకొని ఫ్రీ గిఫ్ట్ అంటూ మెసేజ్ లు వచ్చినప్పుడు స్పందించరాదు. మీ వాట్స్ యాప్ లకు తెలియని నంబర్ ల ద్వారా కాల్స్ మరియు మెసేజ్ లు,లింక్ లు వచ్చినపుడు అప్రమత్తతో వ్యవహరించండి. మోసపూరిత లోన్ యాప్ ల గురించి,మోసపూరిత ఉద్యోగ ప్రకటనలు మొదలగు వాటిపై అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా కాల్ చేసి మీకు లోన్ శాంక్షన్ అయింది లోన్ అమౌంట్ పొందాలి అంటే కొన్ని రకాల ఫీజు చెల్లించాలి అంటే వారు మిమ్మల్ని మోసం చేస్తున్నట్లు గ్రహించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 అనే నంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణ రోడ్డు భద్రత నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వాహనాలు నడిపినప్పుడు తప్పనిసరిగా నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లతో పాటు సైబర్ క్రైమ్ టీం సభ్యులు శ్రీనివాసులు, ఈశ్వర్ సోషల్ మీడియా టీం సభ్యులు అమీర్ లు పాల్గొన్నారు.

# అసంపూర్తి డేటాను మార్చి ఆఖరికి పూర్తి చేయండి

**జీవి నారాయణరెడ్డి.**





**ఓబులవారిపల్లి మార్చి 25 రిపబ్లిక్ న్యూస్.**
అసంపూర్తిగా ఉన్నా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే డేటాను సమగ్రంగా మార్చి 31 నాటికి పూర్తిచేయాలని
బుధవారం తిరుపతి జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డ్,అధికారి జి వి నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు, మండల అభివృద్ధి కార్యాలయంలో జిల్లా అధికారి జివి నారాయణరెడ్డిని మండల అభివృద్ధి అధికారి రాజేందర్ మరియు డిప్యూటీ ఎండిఓ, సచివాలయ సెక్రటరీ బాలసుబ్రమణ్యం ఆయనను శాలువా కప్పి సత్కరించడం జరిగినది, అనంతరం ఓబులవారిపల్లి మండలం లోని మంగంపేట స్వర్ణ వార్డు,స్వర్ణ గ్రామలను సందర్శించారు. పంచాయతీ అభివృద్ధి అధికారులతో ప్రభుత్వం స్వర్ణ గ్రామం ద్వారా చేపడుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర ,ఈకేవైసీ,పి4,స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సిబ్బందితో సమీక్ష నిర్వహించడం జరిగినది,అందులో భాగంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సమయంలో కొన్ని విద్యా అర్హతలు నమోదు చేయబడని రికార్డులను అలాగే, 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులలో మొబైల్ నంబర్లు ధృవీకరించని వారి రికార్డులను తిరిగి సర్వే నిమిత్తం పుష్ చేయడం జరిగిందని , తిరుపతి జిల్లాకు సంబంధించి ఐదు లక్షల అరవై రెండు వేలు అసంపూర్తి డేటాను ఈనెల 31 వ తేదీలోగా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సిబ్బంది పూర్తి చేయాలని తెలియజేశారు. ప్రతి కుటుంబ వివరాలు ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా డేటాను అప్‌డేట్ చేయాలని సూచించారు. అలాగే సిటిజన్ ఈ-కేవైసీ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తిచేసి పెండింగ్ కేసులను వెంటనే క్లియర్ చేయాలని ఆయన తెలిపారు . ఓబులవారిపల్లి మండలం నందు ఓబులవారిపల్లి స్వర్ణ గ్రామం మరియు మంగంపేట స్వర్ణ గ్రామల ఎస్ జి ఎస్ డబ్ల్యూ అధికారి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను తనిఖీ చేసి సచివాలయం సిబ్బందికి సూచనలు జారీ చేసి వారి నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే మరియు సిటిజన్ ఈకేవైసీ అంశములపై సమాచారమును ప్రజలకు పత్రిక మరియు మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని మీడియాను కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేందర్, మండల స్వర్ణ గ్రామ అధికారి , మండల డిప్యూటీ ఎంపీడీవో , స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు




# అందుబాటులో ఉండి అవసరం పడని అంబులెన్స్

**హత్నూర:25 మార్చ్ 26( రిపబ్లిక్ న్యూస్)**
హత్నూర మండలంలో ఉన్న పిహెచ్సి హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న అవసరం పడని అంబులెన్స్ ఈరోజు సిరిపురం గ్రామ పరిధిలో యాక్సిడెంట్ జరగగా అక్కడికేని హత్నూర మండలంలో ఉన్న హాస్పటల్ తీసుకొచ్చి ఇక్కడ అంబులెన్స్ ఉంది కదా అని ఇక్కడికేని సంగారెడ్డి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్దామని వస్తే అందుబాటులో లేని డ్రైవర్ డాక్టర్ ఇట్టి విషయమై పై అధికారులు స్పందించి ఎమర్జెన్సీ ఉన్న కేసును కూడా ఆస్పటల్ డాక్టర్స్ కేర్ తీసుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి అంబులెన్స్ అందుబాటులో పెట్టుకొని డ్రైవర్స్ మరియు దానికి సంబంధించిన యజమానులను డాక్టర్లను అందుబాటులో పెట్టుకోవాలని పై అధికారులను హెచ్చరిస్తున్నాము లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని మరియు కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రాలు అందజేస్తామని తెలియజేస్తున్నాము





# వివాహేతర సంబంధం మోజులో భర్తను హతమార్చిన భార్య

**నలుగురు నిందితుల అరెస్ట్**

**బనగానపల్లి మార్చి 25 రిపబ్లిక్ (న్యూస్)**
నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం కైప వెంచర్లలో జరిగిన దారుణ హత్య కేసును పోలీసులు చేదించారు. ఈ ఘటనకు వివాహేతర సంబంధమే కారణమని దర్యాప్తులో తేలింది. డోన్ పట్టణానికి చెందిన మేరీ అనే మహిళ, మధు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ సంబంధం భర్తకు అడ్డంకిగా మారడంతో, అతన్ని హతమార్చాలని కుట్ర పన్నినట్లు పోలీసులు వెల్లడించారు.
పథకం ప్రకారం, నంద్యాలకు వెళ్దామని నమ్మించి భర్త విల్సన్‌ను ఆటోలో తీసుకెళ్లింది. ఆమెతో పాటు ప్రియుడు మధు, అతని స్నేహితులు అశోక్, రఫీలు కూడా ఉన్నారు. బనగానపల్లె మండలం కైప గ్రామం బయట ఉన్న వెంచర్ ప్రాంతానికి చేరుకున్న తర్వాత, నిందితులు విల్సన్‌పై దాడి చేసి రాళ్లతో కొట్టి కిరాతకంగా హతమార్చారు.
ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు వేగంగా దర్యాప్తు జరిపి, నిందితులను గుర్తించారు. హత్యకు పాల్పడిన భార్య మేరీతో పాటు ప్రియుడు మధు, అతని ఇద్దరు స్నేహితులు అశోక్, రఫీలను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు రూరల్ సీఐ మంజునాథరెడ్డి వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.


మృతి చెందిన విల్సన్ (ఫైల్ ఫోటో)


భర్తను హతమార్చిన భార్య


# ట్రైన్ ఎక్కుతూ అదుపుతప్పి గాయపడ్డా విద్యార్థి

**ఓబులవారిపల్లి మార్చి 25 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం ఓబులవారిపల్లె లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి గానుగపెంట రెడ్డయ్య కాలేజీ అనంతరం ఓబులవారిపల్లి రైల్వే స్టేషన్ నుండి కడప వైపు వెళు తున్న నంద్యాల ప్యాసింజర్ ఎక్కబోయి అదుపుతప్పి పడిపోవడంతో అతని కాలుకి తీవ్రంగా గాయమైనది, గాయపడ్డ వ్యక్తిని హుటాహుటిన అంబులెన్స్ ద్వారా రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది, పూర్తి సమాచారం తెలుసుకోవడానికి రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ కి టెలిఫోన్ ద్వారా కాల్ చేయగా ఆయన మొబైల్ స్విచ్ ఆఫ్ అని వస్తుంది






# ఇళ్ల పన్ను చెల్లించి ఆధర్శంగా నిలిచిన పాత్రికేయుడు. చీఫ్ అధికారి జి. వి. నారాయణ రెడ్డి.



**ఓబులవారిపల్లి మార్చి 25రిపబ్లిక్ న్యూస్.**
మండలకేంద్రమైన ఓబులవారిపల్లి గ్రామపంచాయతిలో మూడు ఇళ్లకు బుధవారం ఇంటిపన్ను చెల్లించిన పాత్రి కేయుడు వార్త పత్రిక తిరుపతి జిల్లా స్టాఫర్ జవ్వాజి మల్లికార్జున పంచాయతీ లోని ప్రజలకు ఆదర్శంగా నిలిచారని, తిరుపతి జిల్లా సచివాలయాల చీఫ్ అధికారి జి. వి. నారాయణ రెడ్డి తెలిపారు. ఇంటి పన్నుల వసూల్లలో వెనుక బడిన పంచాయతీ లైన ఓబులవారిపల్లి, పుల్లంపేట, రైల్వే కోడూరు, చిట్వేల్ మండలాలో బుదువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఓబులవారిపల్లి పంచాయతీ లో పుటిక వారిపల్లెకు చెందిన తిరుపతి జిల్లా వార్త స్టాఫ్ రిపోర్టర్ మల్లికార్జున దగ్గర పంచాయతీ కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం తన ఆధ్వర్యంలో మూడు ఇళ్లకు ఒకేసారి పన్నులు వసూలు చేశారన్నారు. ఆయన చెల్లించడమే కాకుండా మిగి లిన వారితో పన్నులు కట్టించేందుకు తమ వంతు సహాయం చేయాలని అధికారి కోరారు. పన్నులు చెల్లిస్తే ఇంటి పట్ల యజమానికి హక్కు ఉంటుందని తెలుసుకోవాలన్నారు. మండలంలో ఇప్పటి వరకు 87%శాతం వసూలు అయ్యాయని మిగిలిన 13%ఈ నెలాకరు లోపు వసులు చేయాలని ఎం. పి. డి. ఓ. ఎం వి ఎన్ రాజేందర్ , ఈ. ఓ. పి. ఆర్. డి. ఓబులవారిపల్లి కార్యదర్శి బాలసుబ్రమణ్యం పలు పంచాయతీ ల కార్యదర్శులు కు చూచించారు.

# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

**భవిష్యత్‌పై స్పష్టత ఉండాల్సిందే**

**యువత స్వశక్తితో ఎదగడానికి ప్రయత్నించాలి**

**కుప్పం జాబ్ మేళాలో నారా భువనేశ్వరి**



**చిత్తూరు,మార్చి 25 రిపబ్లిక్ (న్యూస్)**
విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సూచించారు. యువత స్వశక్తితో ఎదగాలన్న ఆమె.. కష్టాన్ని నమ్ముకోవాలని, తద్వారా ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలోని ఓ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్‌మేళాలో సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047. ఈ లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే ఏం జరిగిందో గత ఐదేళ్లలో మనం చూశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరు. ఓట్ల కోసం హామీలు ఇవ్వరు. ప్రజల కోసం నిలబడతారు. నేను ఏమి చేయగలనో అదే హామీ ఇస్తానని చంద్రబాబు నాతో ఎల్లప్పుడూ చెబుతూ ఉంటారు. ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు. ఇక తాను గృహిణిగా ఉంటూనే హెరిటేజ్ బాధ్యతలను సవాల్‌గా స్వీకరించానని భువనేశ్వరి చెప్పుకొచ్చారు. 'జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రతిదానికీ అసంతృప్తికి లోనుకాకూడదు. కష్టపడి పనిచేస్తే ఎన్నో అవకాశాలు వస్తాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారు. మంచి ప్రయోజకులు కావాలని, భవిష్యత్తు బావుండాలని తాపత్రయపడతారు. పిల్లలు జీవితంలో ఉన్నతంగా స్థిరపడితే ముందుగా సంతోషించేది తల్లిదండ్రులే. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో నా కుమారుడు లోకేశ్ పెంపకం, చదువు బాధ్యతలు నేనే చూసుకున్నాను. ఏది మంచి, ఏది చెడు అనేది చెప్పి పెంచాను' అని సీఎం సతీమణి తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

# రెన్యూ ప్రాజెక్ట్ భూమి ఇచ్చిన రైతులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుత్తి మార్చి 25( రిపబ్లిక్ న్యూస్ )**
గుత్తి మండలం బాచుపల్లి గ్రామం నందు బుధవారం రెన్యూ పవర్ ప్రాజెక్ట్ కు భూములు ఇచ్చిన రైతన్నలతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బాచుపల్లి గ్రామంలోని 23 మంది రైతులకు రెన్యూ పవర్ ప్రాజెక్ట్ కు భూమి ఇచ్చిన రైతులకు చెక్కులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెన్యూ పవర్ ప్రాజెక్ట్ కు భూములు ఇచ్చినందుకుగాను రైతన్నలందరికీ హృదయపూర్వక ధన్యవాదములు రాష్ట్ర అభివృద్ధి కొరకు మంత్రి నారా లోకేష్ మన నియోజకవర్గంలో ఈ రిన్యూ ప్రాజెక్టును తీసుకురావడం ఎంతో సంతోషకరం, ఈ ప్రాజెక్టు ముందుకు సాగాలంటే రైతన్నలు తమ వంతుగా భూములు ఇస్తేనే అభివృద్ధి అనేది సాధ్యపడుతుందని ఇంకా మిగిలిన రైతన్నలు కూడా ఎటువంటి అపోహలకు పోకుండా భూములు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి అలాగే మన నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు,రెన్యూ ప్రాజెక్టు వారు మాట్లాడుతూ బేతపల్లి,ఊటకల్, ఊబిచెర్ల,బాచుపల్లి,ధర్మాపురం గ్రామాల ప్రజలకు సిసి రోడ్లు,కళ్యాణ మండపం, త్రాగునీరు, విద్యుత్ దీపాలు గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తామని తెలియజేశారు ...ఈ ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పుణ్యవతి,అగ్రికల్చర్ ఏవో ముస్తప్ మహమ్మద్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు ఎం.కె చౌదరి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్,మండల అధ్యక్షుడు లక్ష్మి రంగయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ శ్రీపతి నాయుడు, మాజీ సర్పంచ్ వెంకట రాముడు, మాజీ ఎంపీటీసీ నరసింహులు, డీలర్ రంగస్వామి, యంగన్నపల్లి సర్పంచ్ భరత్, ధర్మాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి, ఊబిచెర్ల సర్పంచ్,చిదంబర ఆయకట్టు చైర్మన్ శ్రీనివాసులు చిరంజీవి రఘు సుధాకర్



# కేరళ ఎన్నికలపైనా గల్ఫ్ యుద్ధ ప్రభావం

**మార్చి 25 రిపబ్లిక్ (న్యూస్)**
పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం కేరళ అసెంబ్లీ ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపనుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ప్రవాస కేరళీయుల భవిష్యత్తు అనిశ్చితిలో పడటంతో, ఈ అంశం ఇప్పుడు అక్కడి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ దేశాల్లోని ప్రవాసులు స్వదేశానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. గల్ఫ్ దేశాల్లో లక్షలాది మంది కేరళీయులు ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుత ఉద్రిక్తతల నడుమ వారి భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రవాసులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలమైందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అయితే, తాము కేంద్ర విదేశాంగ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని అధికార పక్షం స్పష్టం చేస్తోంది. ఈ సంక్షోభం కేవలం రాజకీయంగానే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపైనా పెను ప్రభావం చూపుతోంది. ప్రవాసులు పంపే నగదు రాష్ట్ర జీడీపీలో కీలక పాత్ర పోషిస్తుంది. యుద్ధం కారణంగా వారు ఉద్యోగాలు కోల్పోయి పెద్ద ఎత్తున తిరిగి వస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారం పడుతుందనే ఆందోళన నెలకొంది. మరోవైపు, ముడి చమురు ధరల పెరుగుదల వల్ల నిత్యావసరాల ధరలు పెరగడం కూడా ఓటర్లను ప్రభావితం చేస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రవాసుల అంశాన్ని తమ ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నాయి. ప్రవాస కేరళీయుల కోసం ప్రత్యేక 'వార్ రూమ్' ఏర్పాటు చేస్తామని, యుద్ధం వల్ల తిరిగి వచ్చే వారికి పునరావాసం, ఉపాధి కల్పిస్తామని తమతమ మేనిఫెస్టోల్లో హామీలు ఇస్తున్నాయి. దీంతో పశ్చిమాసియా సంక్షోభం కేరళ ఎన్నికల ఫలితాలను నిర్దేశించే కీలక అంశంగా మారింది.



# శాంతినికేతన్ విద్యార్థుల ఘనత.

## కే సి సి ఎం సైన్స్ ఒలింపియాడ్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకుల పంట!

**నంద్యాల మార్చి 25 (రిపబ్లిక్ న్యూస్)**

క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక 'కల్పనా చావ్లా క్రియేటివ్ మైండ్స్' ప్రాజెక్ట్ వర్క్ బేస్ట్ ఒలింపియాడ్లో తమ మేధస్సును చాటిచెప్పారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి నంద్యాల జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.

విజేతల వివరాలు:

జే.సి. సంతోష్ (8వ తరగతి): తన వినూత్న ప్రాజెక్ట్ పనితీరుతో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు.

కె. సంతోష్ (6వ తరగతి): చిన్న వయసులోనే అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు.

ఘనంగా సత్కారం:

ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ఛైర్మన్ సుధాకర్ విజేతలకు మెడల్స్, సర్టిఫికేట్స్ , మెమెంటోలను అందజేసి అభినందించారు.

సుధాకర్ మాట్లాడుతూ,

"విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల సమర్థమైన మార్గదర్శకత్వం కలిసివస్తే ఎలాంటి విజయాలనైనా సాధించవచ్చని ఈ ఫలితాలు నిరూపించాయి. భవిష్యత్తులో మన విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.




ఈ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# మార్చి 29వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**. 15 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో**

**. పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో**

**రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**

**నంద్యాల మార్చ్ 25 (రిపబ్లిక్ న్యూస్) :**

ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29 వ తేదీ ,ఆదివారం ఉదయం 9 గంటల కు పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని జింకాస్ డ్రాయింగ్ హాల్ నందు నంద్యాల జిల్లా స్థాయి 15 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



**చెస్ పోటీల వివరాలు తెలుపుతున్న జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శులు డాక్టర్ రవి కృష్ణ, రామ సుబ్బారెడ్డి.**

ఈనెల 27 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు జూన్ నెలలో గుడివాడలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు. చెస్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ శైలేంద్ర కుమార్, ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌరవ అధ్యక్షులు రాజేష్, పర్యవేక్షకులు వెంకట్రావు, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారు.ఇతర వివరాలకు నెంబర్ 9010451585 సంప్రదించాలని కోరారు

# దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్

## : మార్చి 25 నుంచి స్లాట్ బుకింగ్ ప్రారంభం

**21 రకాల జబ్బులు, వైకల్యాలకు ఆన్లైన్ ద్వారా సర్టిఫికెట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ప్రకటన**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 25)**



దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ఈ నెల 25వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా స్లాట్‌లు బుక్ చేసుకునే సదుపాయం కల్పించామని చెప్పారు. ఆన్లైన్ విధానంలో మొత్తం 21 రకాల జబ్బులు, వైకల్యాలకు సంబంధించిన సదరం సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు.లెప్రసీ నుంచి కోలుకున్న వారు, లోకోమోటర్ సమస్యలు, డ్వార్ఫిజం, సెరిబ్రల్ పాలసీ, మస్క్యులర్ డిస్ట్రోఫీ, క్రానిక్ న్యూరలాజికల్ సమస్యలు వంటి శారీరక వైకల్యాలతో పాటు మల్టిపుల్ స్క్లెరోసిస్, పార్కిన్సన్స్ వంటి నాడీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు.అలాగే వినికిడి లోపం, మానసిక సమస్యలు, మేధో వైకల్యం, అంధత్వం, లో విజన్ వంటి ఇంద్రియ మరియు మానసిక వైకల్యాలకూ ఈ సేవ అందుబాటులో ఉంటుందని తెలిపారు.రక్త సంబంధిత వ్యాధులు అయిన హీమోఫీలియా, తలసేమియా, సికెల్ సెల్ అనీమియా బాధితులు, యాసిడ్ దాడి బాధితులు, మాట్లాడటం-భాష సమస్యలు, స్పెసిఫిక్ లెర్నింగ్ డిసేబిలిటీ, ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్, అలాగే ఒకటి కంటే ఎక్కువ వైకల్యాలు ఉన్న మల్టిపుల్ డిసేబిలిటీస్ కింద కూడా స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు.స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అర్హత ఉన్న వారికి సదరం సర్టిఫికెట్లు జారీ చేయబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

# నంద్యాల మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**పారిశుధ్యం, సుందరీకరణ, ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక దృష్టిద -జిల్లా కలెక్టర్. రాజకుమారి గణియా**

**నంద్యాల, బ్యూరోమార్చి 25( రిపబ్లిక్ న్యూస్)**

నంద్యాల మునిసిపాలిటీని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లి ఉత్తమ మునిసిపాలిటీగా నిలబెట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆమె, పట్టణ అభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్యత అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, స్పెషల్ అధికారి రాజకుమారి మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఆదాయ వనరుల పెంపు, పౌర సేవల మెరుగుదల వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి విభాగం సమన్వయంతో పని చేస్తేనే మునిసిపాలిటీ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా, పట్టణ అభివృద్ధి పనులను సమయపాలనతో పూర్తి చేయాలని, పనుల నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను



దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీ జిల్లా కేంద్రంగా ఉండటంతో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, అందుబాటులో ఉన్న వనరులతో పాటు కొత్త వనరులను సృష్టిస్తూ మునిసిపాలిటీని ప్రగతి పథంలో నడిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నగర పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశిస్తూ, ప్రతి ఇంటి నుండి 100 శాతం చెత్త సేకరణ జరగాలని సూచించారు. సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసి తడి చెత్త నుండి ఎరువు తయారీ, పొడి చెత్త ద్వారా సంపద సృష్టి చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. పాత డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన చెత్తను బయో మైనింగ్ ద్వారా తొలగించి నగరాన్ని పరిశుభ్రంగా మార్చుతామని చెప్పారు. మునిసిపాలిటీలో విలీనమైన ఆరు గ్రామాల్లో పారిశుధ్యం మరియు తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అలాగే నగర ప్రవేశ ద్వారం నుండి అంతర్గత ప్రాంతాల వరకు సుందరీకరణ పనులు చేపట్టి, విస్తృతంగా పచ్చదనం పెంచుతామని తెలిపారు. ఈ చర్యల ద్వారా నంద్యాలను స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్‌లో ముందంజలో నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల కోసం మునిసిపల్ ఆదాయ వనరులను పెంపొందించడం అత్యవసరమని, హౌస్ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, బిల్డింగ్ ప్లాన్ చార్జీలు, ఖాళీ స్థలాల పన్నులు తదితరాలను ప్రజలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. బకాయిలపై సమీక్ష నిర్వహించి ఆదాయం పెంచే మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. మంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ నంద్యాల మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సుధాకర్స్ డెంటల్ వరల్డ్ హాస్పిటల్ కు జాతీయస్థాయిలో అవార్డు

**నంద్యాల మార్చి 25 (రిపబ్లిక్ న్యూస్) :**



పట్టణానికి చెందిన డాక్టర్ సుధాకర్స్ డెంటల్ వరల్డ్ హాస్పిటల్ కు జాతీయ స్థాయి గౌరవం లభించింది. ముంబై లో జరిగిన ఫేమడెంట్ ఎక్సలెన్సీ ఇన్ డెంటిస్ట్రీ అవార్డ్స్ -2026( డెంటిస్ట్రీ లో ఈ క్లినిక్ ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంది. గత 16 సంవత్సరాలుగా నంద్యాల మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన సుధాకర్ డెంటల్ క్లినిక్ నంద్యాలలో డెంటల్ సేవలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. ఈ క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ మాలపాటి సుధాకర్ రావు, కొడాలి శ్రీ సుప్రజ మాలపాటి మరియు డాక్టర్ పుట్ట గోపి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అత్యుత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ డెంటల్ వరల్డ్ హాస్పిటల్ వైద్య సిబ్బందికి మరియు అక్కడ పని చేసే ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈవీఎం గోదాములను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, బ్యూరోమార్చి, 25 (రిపబ్లిక్ న్యూస్):**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను రాష్ట్ర ఈవిఎం నోడల్ ఆఫీసర్ (డిప్యూటీ సిఈఓ) ఎస్.ఆంజనేయులతో కలిసి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి బుధవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల వద్ద ఏర్పాటు చేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి చేపట్టే రక్షణ చర్యలు, భద్రతా ప్రమాణాలు, 24/7 సర్వేలెన్స్ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని వారు సమగ్రంగా సమీక్షించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు. ఈవీఎంల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. భద్రతా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, జిల్లా ఈవిఎం నోడల్ ఆఫీసర్/ఎస్ఆర్బిసి ఎస్డిసి గుణ భూషణ్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎలక్షన్ డీటీ మనోహర్ కలెక్టర్ వెంట వున్నారు. అలాగే రాజకీయ పార్టీల తరపున ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి సయ్యద్ రియాజ్ భాష, టిడిపి నుంచి శివరామిరెడ్డి, వైయస్సార్సీపి నుంచి సాయిరాం రెడ్డి, బిజెపి నుంచి కె.చంద్రశేఖర్ తదితర పార్టీ ప్రతినిధులు హాజరై పర్యవేక్షణలో పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు హోటల్ దుకాణాలపై తనిఖీ

**గుత్తి మార్చి 25 (రిపబ్లిక్ న్యూస్ )**




గుత్తి పట్టణం గుత్తి ఆర్ఎస్ లో బుధవారం రెవెన్యూ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. రెవెన్యూ అధికారులు రెండు బృందాలుగా విడిపోయిన సిబ్బంది పలు హోటళ్లు, దుకాణాలను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో గృహ అవసరాల కోసం మాత్రమే ఉపయోగించాల్సిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుతున్నట్లు గుర్తించారు. దాదాపు 25 గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసి మదీనా డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీకి అప్పగించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ పుణ్యవతి మాట్లాడుతూ, గృహ వినియోగానికి మాత్రమే కేటాయించిన గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, దుకాణాలు, పరిశ్రమల్లో వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నియమాలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ దాడుల్లో ఉప తాసిల్దార్ సూర్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, వీఆర్వోలు సురేంద్ర, బాలరాజు, పకీరప్ప, సుధాకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అటవీ సమీప గ్రామాల ప్రజలు సహకారం అందించాలి

**- రేంజర్ నాసిర్ ఝూ -నారపురెడ్డి కుంటలో అటవీ సంరక్షణ పై ప్రజలకు అవగాహన**





**బండి ఆత్మకూరు, మార్చి 25, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల్ల అటవీ ప్రాంతం సమీప గ్రామాల ప్రజలు అటవీ సంరక్షణకు సహకారం అందించాలని బండి ఆత్మకూర్ రేంజర్ నాసిర్ ఝూ కోరారు. ఫారెస్ట్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని నారపురెడ్డి కుంట గూడెంలో అటవీ సంరక్షణపై సమీప గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ముందుగా పశువైద్య అధికారి డాక్టర్ అనూషా ఆధ్వర్యంలో కుక్కలకు యాంటీ రేబిస్ టీకాల కార్యక్రమం (వ్యాక్సినేషన్ ప్రోగ్రాం) నిర్వహించారు. తర్వాత రేంజర్ నాసిర్ ఝూ అటవీ,వన్య ప్రాణి సంరక్షణ కోసం ప్రజలు చేపట్టాల్సిన అంశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. అగ్ని ప్రమాదాలు నివారణపై అవగాహన కల్పించారు. అలాగే వన్యమృగాల దాడిలో ఎవరైనా గాయపడిన, పశు నష్టం జరిగిన, అటవీ శాఖ తరపున నష్టపరిహారం చెల్లిస్తామని ఎఫ్.ఆర్.ఓ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హైటోక్స్ట్ మెంబర్ శ్రీధర్ మాట్లాడుతూ అటవీ సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు అటవి వన్య ప్రాణుల పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు.వాటిని కాపాడే బాధ్యత తీసుకోవాలని కోరారు. నాణ్యమైన పశు గ్రాసం కోసం అడవికి నిప్పు పెట్టరాదన్నారు. దీంతో అమూల్యమైన వృక్ష సంపదతో పాటు వన్య ప్రాణులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు.

తదనంతరం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ అనూష మాట్లాడుతూ ముఖ్యంగా కుక్కలలో వచ్చే రేబీస్, ఆంత్రాక్స్, టీ.బీ., బ్రూసెల్లోసిస్ వంటి వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సునీల్, వెటర్నరీ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు ఎఫ్.ఎస్.ఓ లు కాసిం నాయక్, ఎం. నాగరాజు, ఎఫ్.బి.ఓ రాజేష్, ఫక్రుద్దీన్, హైమావతి, ప్రసన్న,వీ.ఎస్.ఎస్. చైర్‌పర్సన్లు, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రీ "సర్వే" భూ కుంభకోణం

## రెవిన్యూ అధికారుల తప్పిదం -వందల ఎకరాల రికార్డుల మాయం

**ఒకరి భూమి మరొకరిపై తారుమారుకు యత్నం**
**కార్యాలయాల్లోనే భూములను మింగేస్తున్న వైనం**
**అధికారులు తప్పుడు రికార్డు సృష్టిస్తూ దౌర్జన్యం**
**అవినీతి తిమింగలాల పై పారని పాసవిక అస్త్రం**
**గుట్టు చప్పుడు కాకుండా తారుమారు రికార్డుల దస్త్రం**
**ఇదే తంతు కొనసాగుతున్నా కలెక్టర్ దృష్టి మాత్రం శూన్యం**







**రిపబ్లిక్ క్రైమ్, రెవెన్యూ, ఉమ్మడి అనంతపురం జిల్లా**

రైట్స్ ఆఫ్ రికార్డ్స్ (ఆర్ ఓ ఆర్) ప్రకారం రెవెన్యూ అధికారులు పనిచేయక పోవడంతోనే ప్రజా సమస్యలు పాతుకుపోయి ఉన్నాయి. వీటిని పరిష్కరించాల్సిన రెవిన్యూ అధికారులే పాచిక అస్త్రాలతో రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దీంతో వందల మంది ఆత్మహత్యలకు ప్రేరేపించడమే కాక.. రెవెన్యూ అధికారుల తప్పుల రికార్డులు సృష్టించడం వల్ల చనిపోయిన దాఖలాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంతమందో పక్కా లెక్క తేలడం లేదు.. లెక్కకు మించి రైతుల ఆత్మహత్యలు లెక్క కట్టగలరా అన్నది ప్రశ్నార్ధకమే..........? చనిపోయిన రైతుల ఆత్మహత్యలకు కారకులైన రెవిన్యూ అధికారులపై చట్టపరమైన కేసులను నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పొలం హక్కులు ఉండి, సాగులో ఉన్నప్పటికీ కూడా ఒకరి భూములను మరొకరి పేర్ల మీద అనదధికారిగంగా రికార్డులను తారుమారు చేస్తున్నారు. దొడ్డిదారిలో డబ్బులు సంపాదించేందుకు కక్కుర్తి పడుతున్నారు. యదేచ్ఛగా లక్షల రూపాయలను దండుకొని కొందరి భూములను మరొక్క వ్యక్తులపై ఆన్లైన్ నమోదు చేసి... కొద్దిరోజులకు తిరిగి ఆన్లైన్ నుంచి తొలగించేస్తున్నారు. దీంతో నష్టపోయిన రైతులు లబోదిబోమంటూ సంవత్సరాల తరబడి మండల తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ భూ హక్కు పత్రాలను తీసుకుని కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఇలా తిరిగే రైతులు కొన్ని వందల సంఖ్యలో ఉన్నారనే చెప్పవచ్చు.

అందులో భాగంగా ఒకరు భూములు మరొకరిపై తప్పుడు రికార్డులను సృష్టించి ఏకంగా భూహక్కుదారులపైనే మరీ దౌర్జన్యం చేస్తున్న అధికారులు రెవెన్యూ కార్యాలయాలలో కుప్పల తెప్పలుగానే ఉన్నారు. ఇలా కక్షపూరితంగా వ్యవహరిస్తున్న వారిపైన శాఖపరమైన చర్యలు తీసుకున్న సందర్భాలు లేవు. అధికారుల తప్పిదాలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు వెలుగులోకి రానివి ఎన్నో....

### వ్యక్తులపై ఉన్న భూ రికార్డులను ఉన్నఫలంగా తొలగింపు


భూముల రీ "సర్వే" చేయడంతో వచ్చిన సమస్యలు....భూ హక్కుదారుల భూములపై రెవెన్యూ అధికారులు తప్పుడు నివేదికలో తయారు చేస్తూ రైతుల నిండు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఫేక్ పత్రాలను సృష్టిస్తున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి విధులనుంచి తొలగించాల్సి ఉంది. ఇలా తొలగించకపోవడంతోనే

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొన్ని వందల భూములను అధికారులు తప్పుడు పత్రాలతో భూములను మింగేస్తున్నారు.అందులో భాగంగా వందల కుటుంబాలు భూములను కోల్పోయిన సంఘటనలు ఎన్నో...కార్యాలయాలలో కొందరు అక్రమార్కు అధికారులే వీటన్నిటికీ కారణమని చెప్పవచ్చు. అందులోనూ భూ హక్కుదారునిగా ఒక వ్యక్తిపై ఉన్న రికార్డులను ఉన్నఫలంగా తొలగించేస్తున్నారు. ఇలా తొలగించిన వాస్తవాలు రైతులకు అధికారికంగా తెలియక పోవడమే పెద్ద సమస్యగానే మిగిలిపోయింది.భూ రికార్డులను తొలగించే అధికారులు ఏ కారణం చేత తొలగించాల్సి వస్తుందో భూ హక్కుదారులకు నోటీసులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. కార్యాలయాలలో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారికి అనుకూలంగా రైతుల భూములను వేల ఎకరాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులే మింగేశారు. వీటివల్ల కోట్ల రూపాయలను





రికార్డులను తారుమారు చేసిన చేసిన అధికారులు



ఆర్మీ కుటుంబానికి చెందిన వారే భూ బాధితులు

వెనకేసుకుని లబ్ది పొందుతున్నారు. వందల ఎకరాలను కొల్లగొట్టిన అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించరు. అందులోనూ కోట్ల రూపాయలను అక్రమంగా కాజేసిన అధికారులను వీధుల నుంచి తొలగించరు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఇప్పటికి కూడా ప్రభుత్వం వారిని గుర్తించిన పాపాన పోలేదు. ప్రభుత్వం పక్కా లెక్క తేల్చే అవకాశం ఉందా అన్నది ప్రశ్నార్థకం.

### తప్పుడు రికార్డులను సృష్టిస్తున్న వారిపై కేసులు

రైతుల ప్రాణాలను తీసే హక్కు రెవెన్యూ అధికారులకు ఎవరిచ్చారన్న ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోయింది. ఏకంగా రైతుల ప్రాణాలు తీసిన అధికారులపై ఎంక్వయిరీ చేయించాల్సిన ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం వీటిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఒక కుటుంబంలో ఇంటి యజమాని మరణిస్తే... మరణానికి కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి... సస్పెండ్ అయిన అధికారుల బ్యాంకు ఖాతాల నుంచి మరణించిన రైతుల కుటుంబాల వ్యక్తుల ఖాతాలలో ప్రభుత్వాలు, అధికారుల యంత్రాంగం కలిసి డబ్బులు జమ చేయాల్సిన అవసరం ఉంది. భూ హక్కుదారుల భూములను తొలగించేస్తూ...తప్పుడు రికార్డులను సృష్టిస్తూ ఉన్న వారిపై కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు.

### ప్రజలకు సేవ చేసే సీటులో కూర్చోవడం సిగ్గుచేటు

తప్పు చేసిన అధికారులను వెనకేసుకు రావడం జిల్లా ఉన్నతాధికారులుగా మీకు భావ్యమేనా.... ఇది మీకు తగునా.. రెవెన్యూ కార్యాలయాలలో అవినీతి తిమింగలాలపై పాసవికి అస్త్రం ఎందుకు పారలేదు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలు ఎన్నో...ప్రాణం విలువ తెలియని అధికారులు కార్యాలయాలలో ప్రజలకు సేవ చేసే సీటులో కూర్చోవడం అనేది సిగ్గుచేటు. ఇలాంటి అధికారులను తక్షణమే సస్పెండ్ చేయడమే గాక... జిల్లా ఉన్నత అధికారులు కఠిన చర్యలు చేపట్టాల్సి ఉంది.

### రెవెన్యూలో నష్టపోయిన మహిళల కన్నీటి గాధ

రెవెన్యూ అధికారుల అస్త్రం .. దస్త్రం పై పడి ఎన్నో వందల కుటుంబాలు సర్వనాశనమయ్యాయి. దీంతో వారు ఎంత నష్టాన్ని కోల్పోయారో వారిని కదిలిస్తే ఇట్టే అర్థమవుతుంది. ఆ కుటుంబాలలో నష్టపోయిన మహిళల కన్నీటి గాధను ఏ ప్రభుత్వాలు కానీ, ఏ ఉన్నతాధికారులు కానీ బాధిత కుటుంబాల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరిస్తున్నారా... పరిష్కారమనే ప్రశ్న రెవెన్యూ శాఖలో ప్రశ్నగానే మిగిలి ఉంది... కానీ పరిష్కారం చూపే దిశగా లేకపోవడమే ఎన్నో ఆత్మ"హత్య"లకు పరాకాష్ట. మరి అధికారులకు చనిపోయిన కుటుంబాల బాధితుల ఆర్తనాదాలు వినిపించడం లేదా... రైతులు పొలాలలో వేసిన పంటలు పండక, ఒకవేళ పంట పండినప్పటికీ కూడా మద్దతు ధర లేకపోవడంతో.. పెట్టిన పెట్టుబడి రాక .. చేసిన అప్పులు తీరక... ఇలా ఎన్నో కారణాలతో బ్రతుకీడుస్తూ చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న కొన్ని వందల మంది భూములను తారుమారు చేసేందుకు రెవిన్యూ అధికారులకు ఏ అధికారి "హక్కులు" కల్పించారో బహిరంగంగా చెప్పగలరా... బహిరంగ చర్చలకు రెవెన్యూ అధికారులు సిద్ధం కాగలరా...

### రైతుల భూములను యదేచ్ఛగా కొల్లగొట్టేస్తున్నా..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భూములను అప్పనంగా మరొకరి పేర్ల మీద అస్త్రాన్ని ఉపయోగించి దస్త్రాలతో జోరుగా రీ సర్వేలో భారీ భూ కుంభకోణానికి వడిగట్టారనే చెప్పవచ్చు.

దీంతో జిల్లాలో అధికారులు అక్రమ మార్గంలో కోట్ల రూపాయలను పోగేసుకుని, రైతుల భూములను యదేచ్ఛగా కొల్లగొట్టేస్తున్నారు. అడిగే నాథుడే ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క అధికారి కూడా లేడు. దీంతో అధికారుల పాసవిక దస్త్రాలకు బలైన వారెందరో. లోపాయికారికంగా కోట్ల రూపాయలను కొల్లగొడుతూ.. భారీగా ఆస్తులను పోగేస్తున్నారు. దీంతో మండల తహసిల్దార్ ల కార్యాలయాలపై జిల్లా ఏసీబీ అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారుల నిఘా పర్యవేక్షణ గురితప్పితే అక్రమార్కులు చేజారిపోయేటట్లు ఉన్నారు. అంతేకాక వారు ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఎంతైనా ఉంది. నగరంలోని పెద్ద హోటల్లు, నగర సివార్లలోని పేద్ద డాబాలలో అధికారులకు ముడుపుల మూటలు గుర్తుచప్పుడు కాకుండా అందుతున్నాయి. వీరు అంతే తెలివిగా ఫోన్ పే, గూగుల్ పే, బ్యాంకు ఖాతాలలో ట్రాన్సాక్షన్స్ నిలిపివేశారని విశ్వాసనీయ సమాచారం. డబ్బుల లావాదేవీలను మాట్లాడుకున్న తర్వాత నమ్మిన బంట్లు, సిబ్బంది ద్వారాఅక్రమ ముడుపులు పకడ్బందీగా తహసిల్దార్ ల స్వగృహాలకు చేరే విధంగా పకడ్బందీగా ప్రణాళికలు రచించుకొని తూచా తప్పకుండా అనుసరిస్తున్నారు. వీటి పైన కూడా ఏసిబి అధికారులు కాస్త దృష్టి పెట్టిపెట్టాలి.

అక్రమ ముడుపుల వసూళ్లు అధికమవడంతో లక్షల రూపాయలు రెవిన్యూ శాఖలో చేతులు మారుతుండడం గమనార్హం.









### లంచాల ముడుపుల యాపార దందా

కార్యాలయాలలో తహసిల్దార్ లురెవెన్యూ వెబ్సైట్ నుంచి థంబ్ వేస్తే తప్ప రికార్డులు మారడానికి వీలు లేకుండా కల్పించినటువంటి వెబ్సైట్.. ఆధారంగా... కిందిస్థాయి సిబ్బంది నుంచి తహసిల్దార్ వరకు లంచాల ముడుపుల యాపార దందా సాగుతోంది. లక్షణంగా వారి వ్యక్తిగత ఆదాయాలు, ఆస్తులు పెరిగిపోతున్నాయి. తరాలు బతికేందుకు దస్త్రాలను తారుమారు చేస్తున్న అధికారులు ఎందరో.భూ రికార్డులను తారుమారుతో వ్యక్తుల యొక్క వ్యక్తిగత కక్షలకు దారి తీసిన సందర్భాలు ఎన్నో . భూముల తకరారుకు బలైపోయిన కుటుంబాలు ఎన్నో. కోర్టుల చుట్టూ ఎన్నో ఏళ్ల తరబడి తిరుగుతున్నప్పటికీ కూడా పరిష్కారం కాక వయసు మీద పడిపోయి చనిపోయిన భూ హక్కుదారు లెందరో. వీటితో భూమి నష్టపోవదమే కాక ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలు ఎన్నో. వీటన్నిటికీ ఆ శాఖ అధికారులే కారణం అని చెప్పవచ్చు. ఎవరైతే భూములను నష్టపోయి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారో... ఆ రైతుల కుటుంబాలకు ఆసరాగా నిలవాల్సిన ప్రభుత్వాలు చేతులెత్తేసాయి. దీంతో బాధిత కుటుంబాలు ఎన్నో రోడ్డున పడ్డాయి. వీటికి రెవెన్యూ అధికారుల తప్పిదాల వల్ల జరిగిన ఆర్థిక నష్టాలే... చంపబడేందుకు ప్రేరేపించిన అధికారుల తప్పిదాలే ప్రధాన కారణం. ఇలాంటి అధికారుల వల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లెక్కలేనన్ని కుటుంబాలు వీధిన పడి నలిగిపోతున్నాయి.

ఇలా నలిగిపోతున్న కుటుంబాలపై ఏ ప్రభుత్వాలు, ఏ ఉన్నతధికారులు వెన్నుదన్నుగా నిలిచారు. మరి అలాంటిది తప్పు చేసిన అధికారులపై ఉన్నతధికారులు మరి ఎందుకు మౌనం.దీంతో వందల కుటుంబాలకు ప్రాణ నష్టం వాటిల్లింది. వాటిల్లిన ప్రాణ నష్టాలకు ఆ శాఖ అధికారులే బలమైన కారణం. అయితే ఉమ్మడి జిల్లాలోని ఉన్నతాధికారులు ఎంతమంది అవినీతి అధికారులపై చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com